# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com


నెరవేరిన మిడ్ మానేరు నిర్వాసితుల కల..




05


తెలంగాణ ఎడిటర్ : విప్పల చంద్రశేఖర్ | సోమవారం | 18.11.2024 | పేజీలు: 08 | నమూనా సంచిక | వెల : అమూల్యం


## కలెక్టర్‌పై దాడి కేటీఆర్ పనే

ఆయన వెనక ఉండే దాడి చేయించారు

- అమాయకులను బలి చేస్తున్నారు
- నిజాలు తేల్చిన తర్వాతనే చర్యలు తీసుకుంటాం
- మూసీ ప్రక్షాళన అడ్డుకుంటే పురుగులు పడి చస్తారు
- మంత్రి కొండా సురేఖ



2

# వీరుల గడ్డలో విద్రోహులు

## ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్, అశోక్ చవాన్‌పై సీఎం ఫైర్

- అబద్ధాల పోటీలు పెడితే దేశంలో నెంబర్ వన్‌గా ప్రధాని మోడీ నిలుస్తారు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మహారాష్ట్రలోని నయాగామ్, భోకర్, నాందేడ్‌లో ఎన్నికల ప్రచారం



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:** ఛత్రపతి శివాజీ, జ్యోతి బాపూలే, బీఆర్ అంబేడ్కర్, బాలా సాహెబ్, శరద్ పవార్ వంటి యోధులు నేలలో ఇప్పుడు ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్, అశోక్ చవాన్ వంటి విద్రోహులు తయారయ్యారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. వారు గుజరాత్ గులాంలుగా మారారని అన్నారు. మహా రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా నయాగామ్, భోకర్, నాందేడ్ ప్రచార సభల్లో ఆయన ఆదివారం ప్రసంగించారు. అనంతరం సోలాపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. అబద్ధాల పోటీలు పెడితే దేశంలో నెంబర్ వన్‌గా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిలుస్తారని

మిగతా 2లో..

## తెలంగాణలో గ్రూప్-3 పరీక్షలు ప్రారంభం



2

## ఫోటో షూట్ కోసమే 'మూసీ నిద్ర'

- బస కోసం దోమలు, ఈగల మందు కొట్టారు
- మూడు నెలలు అక్కడ ఉంటే ప్రజల అవస్థలు తెలుస్తాయి
- మూసీ ప్రాజెక్టు ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కుట్ర
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్



2

## జార్ఖండ్ ఖనిజ సంపదపై బీజేపీ కన్నేసింది

- ఇండియా కూటమిని గెలిపించండి, జార్ఖండ్ భవిష్యత్‌ను కాపాడండి
- అధికారంలోకి రాగానే ఏడు హామీలు అమలు చేస్తాం
- జనాభా నిష్పత్తి ప్రకారం సంపద పంచుతాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- జార్ఖండ్ రాష్ట్రం బొకారో నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం



2

## ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫ్రీ

- తెలంగాణలో నేటి నుంచి నూతన ఈవీ పాలసీ
- హైదరాబాద్ పరిధిలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతున్నం
- ఢిల్లీలోలాగా హైదరాబాద్‌లో కాలుష్యం సమస్య తలెత్తకూడదు
- అందుకే ఈ నిర్ణయం తీసుకున్నం
- రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



2

## పకడ్బందీగా ప్లాన్ చేశారు

- అన్ని ఏర్పాట్లు చేసుకుని 'మూసీ నిద్ర'
- నిర్వాసితుల సమస్యలు తెలుసుకోవాలనుకుంటే ఆలౌట్లు, మస్కిటో కాయిల్స్ ఎందుకు?
- మంత్రి శ్రీధర్ బాబు

2



## ఒట్టేసి చెబుతున్నా..

### తులసీ రాంనగర్‌లో దుర్గంధం, వాసన రావట్లేదు

- మూసీ పక్కన ఇళ్లు కూల్చివేస్తారనే భయంతో 10 మంది చనిపోయారు
- మూసీ ప్రాజెక్టు పూర్తి చేయాలంటే వేలాది ఇండ్లు కూల్చాల్సి వస్తుంది
- డ్రైనేజీ సంగతి తేల్చకుండా ఇల్లు కూల్చడం ద్వారా ప్రాజెక్టు ఎలా చేపడతారు?
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

2



## రెండు రోజులు కనపడకుంటే ఇంత రాద్ధాంతమా?

### లేచినా, పడుకున్నా.. బీఆర్ఎస్ నేతలకు నేనే గుర్తుకొస్తున్న

- అందుకే బీఆర్ఎస్ సంగతి చెబుతామని వచ్చా
- కలెక్టర్‌పై దాడి చేయడం వెనుక కేటీఆర్, బీఆర్ఎస్ నేతలున్నారు
- కాంగ్రెస్ సర్కార్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు
- కేంద్ర మంత్రి బండి సంజయ్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:** కాళ్ళ నొప్పితో రెండు రోజులు కనపడలేదు దానికి ఇంత రాద్ధాంతం చేయాలా అని బీఆర్ఎస్ శ్రేణులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. లేచినా, పడుకున్నా.. బీఆర్ఎస్ నేతలకు నేనే గుర్తుకువస్తున్నా.. అందుకే బీఆర్ఎస్ సంగతి చెబుతామని వచ్చానని తెలిపారు. కలెక్టర్ పై దాడి అనేది దారుణం అన్నారు. రైతులు కలెక్టర్ పై దాడి చేయలేదని స్పష్టం చేశారు. ఈ దాడి వెనుక కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు ఉన్నారని కాంగ్రెస్ చెప్పింది.. అయిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శం అన్నారు. కేటీఆర్ నక్క వినయం ప్రదర్శించి అన్ని ఛానెళ్లను కేటీఆర్ ఇంటర్వ్యూ ఇచ్చారన్నారు. కేసీఆర్

మిగతా 2లో..





# కలెక్టర్‌పై దాడి కేటీఆర్ పనే..

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. లగచర్లలో వికారాబాద్ కలెక్టర్‌పై దాడి కేటీఆర్ పనే అని ఆరోపించారు. కేటీఆర్ వెనక ఉండే దాడి చేయించారని, ఇప్పుడు అమాయకులను బలి చేస్తున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన అధికారులను కూడా విదేశాల్లో దాచారని మంత్రి కొండా సురేఖ అన్నారు. బీఆర్ఎస్ ది తుగ్లక్ పాలన అని, ఆ పార్టీ నేతలకు పిచ్చిపట్టిందని దుయ్యబట్టారు. కేటీఆర్ విషయంలో నిజాలు తేల్చిన తర్వాతనే చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు.. మూసీ ప్రక్షాళన అడ్డుకుంటే పురుగులు పడి చస్తారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధిపై దృష్టి సారించారని మంత్రి కొండా సురేఖ అన్నారు. దుష్టపాలన అంతమొందించి ఏడాది పాలన సందర్భంగా విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా లక్ష మంది మహిళలతో విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. వరంగల్‌ను తెలంగాణకు రెండో రాజధాని కోసం అడుగులు పడుతున్నాయని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# పకడ్బందీగా ప్లాన్ చేశారు



ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

బీజేపీ చేపట్టిన 'మూసీ నిద్ర' కార్యక్రమంపై తెలంగాణ మంత్రులు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. తాజాగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పకడ్బంది ఏర్పాట్లు చేసుకుని బీజేపీ నాయకులు మూసీ నిద్ర కార్యక్రమం చేశారని ఆరోపించారు. నిర్వాసితుల సమస్యలు నిజంగా తెలుసుకోవాలనుకుంటే ఆలౌట్లు, మస్కిటో కాయిల్స్ అవసరమా అని అన్నారు. కిషన్ రెడ్డికి ఇప్పటికైనా ఆ ప్రాంత వాసుల సమస్య తెలిసిరావొచ్చు.. కలుషితమైన నీరు, గాలి మధ్య దుర్భర జీవితం గడుపుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మూసీ నిర్వాసితుల కష్టాలు తెలవాలంటే అక్కడికి వెళ్లి ఉండాలని సీఎం అన్నారు.. రాష్ట్రంలో పార్టీపై నిందలు వేస్తే మహారాష్ట్రలో ఓట్లు వస్తాయని మూసీ నిద్ర ఎంచుకున్నారని ఆరోపించారు. మంచి నీరు, మంచి ఇల్లు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం చూస్తుంది.. ఓట్లు వేసి ఎంపీగా, ఎమ్మెల్యేలుగా గెలిచిన వారే ప్రక్షాళన అడ్డుపడుతున్నారని మంత్రి మండిపడ్డారు. గోడలు కడితే సరిపోతుంది అంటూ బీజేపీ నాయకులు అంటున్నారు.. డీపీఆర్ రానివ్వండి శాస్త్రీయంగా గోడలే కట్టాలో.. ఇంకేమైనా చేయాలో సలహాలు ఇవ్వండని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫ్రీ

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:



తెలంగాణలో రేపటి నుంచి నూతన ఈవీ పాలసీ ప్రవేశపెట్టనున్నట్లు రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. కొత్త ఈవీ పాలసీ అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయిస్తున్నట్లు రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ పరిధిలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతున్నామని ఆయన వెల్లడించారు. ఢిల్లీ నగరంలోలాగా హైదరాబాద్‌లో కాలుష్యం సమస్య తలెత్తకూడదని ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

**రవాణశాఖలో కీలక మార్పులు...**

తెలంగాణలో రవాణా శాఖ పరంగా మార్పులు చేర్పులు తీసుకొచ్చి ప్రజల్లో చైతన్య తెచ్చే కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి పొన్నం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో హైదరాబాదు ను కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతామని మంత్రి ప్రకటించారు.గతంలో 20202030 ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ తీసుకొచ్చారని, జీవో నెంబర్ 41 ద్వారా 2026డిసెంబర్ 31 వరకు అమలులో ఉంటుందని చెప్పారు.

**కాలుష్య రహితంగా హైదరాబాద్...**

తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాలకు పరిమితి లేదని, కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ మార్చాలని ప్రణాళికలు తీసుకువచ్చామని మంత్రి పొన్నం చెప్పారు.ఎలక్ట్రిక్ బస్సులు కొన్నట్లైతే , కార్లు ఆర్టీసీ బస్సులు , సంస్థల బస్సులు 100 శాతం టాక్స్ మినహాయింపు చేయాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి వివరించారు. ఆదివారం హైదరాబాద్ లో 83 పఠాన్ చేరు 72 కాలుష్యం ఉందని,కాలుష్యాన్ని తగ్గించాలంటే ఈవి పై పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని మంత్రి చెప్పారు.

**హైదరాబాద్ లో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు...**

హైదరాబాద్ లో ఇప్పుడున్న మూడు వేల బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తేవాలని సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని మంత్రి పొన్నం వెల్లడించారు. త్వరలోనే సిటీ లో మొత్తం ఆర్టీసీ బస్సులు నడుస్తాయన్నారు. హైదరాబాద్ జీహెచ్ ఎంసీ మాత్రమే కాకుండా తెలంగాణ మొత్తం ఈవి పాలసీ ఉంటుంది

**ఇక వాహనాలకు కాలుష్య పరీక్షలు...**

ఈవీ వాహనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ప్రజలను కోరుతున్నానని మంత్రి చెప్పారు. భవిష్యత్ తరాలకు కాలుష్యం నుంచి నివారించండి అని కోరారు. వాహనాలు 15 సంవత్సరాల దాటిన వాటికి స్క్రాప్ చేయాలనే పాలసీ తెచ్చాన్నారు. ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్స్ తెస్తున్నామని,వాహనదారులు పొల్యూషన్ టెస్ట్ చేసుకునేలా అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.

**రోడ్డు సేఫ్టీపై అవగాహన కార్యక్రమాలు...**

దేశంలో లక్ష 50 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని,తెలంగాణ లో రోజుకు 20 మంది చనిపోతున్నారని మంత్రి తెలిపారు.రోడ్ సేఫ్టీ పై గురువా రెడ్డి సంస్థ లైసెన్స్ ఇచ్చే ముందే అవగాహన కల్పించాలని నిర్ణయం తీసుకుందన్నారు.యునిసెఫ్ ద్వారా స్కూళ్లలో రోడ్డు అవేర్నెస్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ''రవాణా శాఖ కు కొత్త లోగో వస్తుంది..కొత్త వాహనాలు వస్తున్నాయి .ఎన్ఫోర్స్ మెంట్ కి చెడ్డ పేరు రాకుండా ఉండాలి..రవాణా శాఖ లో పలు సంస్కరణలు తీసుకొస్తున్నాం..రేపటి నుంచి ఎలక్ట్రిక్ వాహనాలు అన్ లిమిటెడ్ గా కొనుక్కోవచ్చు'' అని మంత్రి పొన్నం చెప్పారు.

# ఒట్టేసి చెబుతున్నా..

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

ఒట్టేసి చెబుతున్నా.. తులసీ రాంనగర్ లో దుర్గంధం, వాసన రావడం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. మూసీ పక్కన ఇళ్లు కూల్చివేస్తారనే భయంతో ఒక్క తులసీ రాం నగర్ లో గుండెపోటుతో 9 నుంచి 10 మంది చనిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుకున్నట్లు మూసీ ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటే వేలాది ఇండ్లు కూల్చేయాల్సి వస్తుందన్నారు. కోటిమంది డ్రైనేజీ నీళ్లు.. మూసీలో వెళ్తుంది.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. సీఎం ముందుగా చేయాల్సిన పని కాలుష్య జలాలు మూసీలో కలవకుండా చేయాలన్నారు. డ్రైనేజీ సంగతి తేల్చకుండా ఇల్లు కూల్చడం ద్వారా ప్రాజెక్టు ఎలా చేపడతారు ? అని ప్రశ్నించారు. మూసీ డీపీఆర్ ఎప్పుడు పూర్తి అవుతుంది? కృష్ణా నీళ్ళు తెస్తారా ? గోదావరి నీళ్ళు తెస్తారా ? అని మండిపడ్డారు. లక్షా యాభై వేల కోట్లు ఎక్కడ నుంచి తెస్తారు ? రేవంత్ పాలన ఏడాది పూర్తయ్యిందన్నారు. డీపీఆర్ రావడానికి రెండేళ్లు పడుతుందన్నారు. ఒట్టేసి చెబుతున్నా.. తులసీ రాం నగర్ లో దుర్గంధం వాసన రావడం లేదని తెలిపారు. పేదల నివాసం ఉంటున్న ఇళ్లపై రేవంత్ కన్ను పడింది.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని అనుకుంటున్నారని తెలిపారు. పేదల జోలికి వెళ్లకుండా పునర్జీవం చేయాలన్నారు. మూసీ ప్రక్షాళన అనే వార్త వింటేనే భయంతో వణికిపోతున్నారని తెలిపారు. కక్ష పూరితంగా వ్యవహరించవద్దన్నారు. హుస్సేన్ సాగర్ లో కొబ్బరినీళ్లు చేస్తా అన్న కేసీఆర్ ఫార్మ్ హౌస్ కి వెళ్ళాడని కీలక వ్యాక్యలు చేశారు. హుస్సేన్ సాగర్ ప్రక్షాళన చేయాలన్నారు. మహారాష్ట్రలో తెలంగాణలో ఇచ్చిన హామీలు అమలు చేసినట్లు పెద్ద పెద్ద ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. ఇల్లు కూల్చకుండా ప్రక్షాళన చేయాలని తెలిపారు. నల్లగొండ రైతులకు న్యాయం చేయాలని అన్నారు. నిజాం రిటైనింగ్ వాల్ కట్టినట్లు హై కోర్టు దగ్గర ఆనవాళ్లు ఉన్నాయన్నారు. రేవంత్ మళ్ళీ ముఖ్యమంత్రి కాలేడని కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు సహకరిస్తే నే పూర్తికాలం సీఎంగా రేవంత్ పనిచేస్తారన్నారు. అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్‌తో తనను కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారన్నారు.




# జార్ఖండ్ ఖనిజ సంపదపై బీజేపీ కన్నేసింది

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

బీజేపీకి ఝార్ఖండ్ ప్రజలపై ప్రేమ లేదు.. ఇక్కడి ఖనిజ సంపదపై కన్ను వేసిందని స్టార్ క్యాంపెనర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన జార్ఖండ్ రాష్ట్రం బొకారో నియోజకవర్గంలోని శివండి, దుంది బజార్, ఆజాద్ నగర్ తదితర బ్లాక్‌లల్లో ఇండియా కూటమి పక్షాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జార్ఖండ్ రాష్ట్రంలోని అపార ఖనిజ సంపదను అదానీ, అంబానీలకు అప్పగించేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తుందని అన్నారు. మీ బిడ్డల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మీ సంపదను, వనరులను కాపాడే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జనాభా నిష్పత్తి ప్రకారం ఈ దేశ వనరులు పంచాలని రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలోనూ ఎన్నికల ముందు ఇదే ప్రధాన అస్త్రంగా ప్రచారం చేశామని.. ఆ రాష్ట్ర ప్రజలు గుర్తించి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని భట్టి విక్రమార్క చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం.. జనాభా నిష్పత్తి ప్రకారం వనరులు, సంపద పంచేందుకు తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభించామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే క్యాబినెట్లో తీర్మానం చేశామని.. ఆ తర్వాత అసెంబ్లీలో ఏకగ్రీవంగా కుల గణనకు బిల్లు పాస్ చేయించామని.. ప్రస్తుతం తెలంగాణలో శరవేగంగా సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రంలోనూ ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే.. ఇక్కడి సంపద ఈ ప్రాంత వాసులకే పంచుతామని.. అందుకు ఇక్కడ కూడా సమగ్ర కుటుంబ సర్వే చేపడతామని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా సంపద ఎవరి వద్ద ఉంది, ఉద్యోగాలు ఎవరికి వచ్చాయి వంటి అన్ని వివరాలు తెలుస్తాయన్నారు. ఆదివాసీలు, దళితులు, వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను 20 ఏళ్లకు పైగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేతగా.. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా వివిధ హోదాల్లో పనిచేస్తున్నానని తెలిపారు. జార్ఖండ్ తరహాలోనే తెలంగాణ ప్రజలు మా నీళ్లు, నిధులు, నియామకాలు మాకు కావాలని సుదీర్ఘ పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నారని వివరించారు. ప్రత్యేక రాష్ట్రాన్ని మొదట 10 సంవత్సరాల పాటు పాలించిన వారు రాష్ట్ర సంపద, వనరులను దోచుకున్నారని భట్టి విక్రమార్క తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల ముందు నాలుగు నెలలపాటు విరామం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా తాను మహా పాదయాత్ర నిర్వహించానని వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్ర సంపదను సామాన్యులకు పొందుతామని తెలిపాం.. అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను ఒకటి తరువాత ఒకటి అమలు చేస్తున్నామని అన్నారు. విద్యుత్ శాఖ మంత్రిగా 200 యూనిట్ల వరకు గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు ఉచితంగా విద్యుత్తును సరఫరా చేస్తున్నామని చెప్పారు. రూ. 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ పథకాలు చేపట్టామని తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రంలోనూ మహాకూటమి అధికారంలోకి రాగానే తెలంగాణ తరహాలో ఏడు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మహాకూటమి అధికారులకు రావడం ఖాయం.. చివరి రెండు రోజులు మహాకూటమి, నాయకులు కార్యకర్తలు అవిశ్రాంతంగా శ్రమించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధైర్యంగా సమిష్టిగా ప్రచారం చేసి ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు.

# ఫోటో షూట్ కోసమే 'మూసీ నిద్ర'

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మూసీ ప్రాజెక్టు ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫోటో షూట్ కోసం మూసీ నిద్ర చేశారని అన్నారు. బస చేసే ముందు ఆ ప్రాంతంలో దోమల మందు, ఈగల మందు కొట్టారు.. మూడు నెలలు అక్కడ ఉంటే ప్రజల అవస్థలు తెలుస్తాయని పేర్కొన్నారు. మూసీ పక్కన మూడు నెలల బస చేయండని మా సీఎం సవాల్.. నేను కూడా వస్తాను. మీరు నేను ఇద్దరం కలసి మూడు నెలలు అక్కడ బస చేద్దాం రండి అని సవాల్ చేశారు. అక్కడి ప్రజలు అనారోగ్యాల పాలు అవుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ గ్రాఫ్ పడిన ప్రతీసారి కిషన్ రెడ్డి బయటకి వస్తారు.. బీఆర్ఎస్ ను ప్రొటెక్ట్ చేయడానికి కిషన్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఒక్కరోజు నిద్ర చేసి ఏం సాధించారని పీసీసీ చీఫ్ ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి అందుకు అడ్డు పడుతున్నారు. సబర్మతి రివర్ ఫ్రంట్ కి ఒక న్యాయం.. మూసీ రివర్‌కి ఒక న్యాయమా..? అని ప్రశ్నించారు. మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇచ్చి ఆదుకుంటాం.. వారి పిల్లలకు విద్య అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రపంచంతో తెలంగాణ పోటీ పడుతుంది అనగానే.. వీళ్లకు భయం పట్టుకుందన్నారు. గుజరాత్‌ను ఎక్కడ తెలంగాణ వెనక వేస్తుందో అన్న భయం బీజేపీని వెంటాడుతుందని పేర్కొన్నారు. ప్రళయాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. ఒక్కరోజు నిద్రతో అక్కడి ప్రజల అవస్థలు ఏం తెలుసుకున్నారో చెప్పండని ప్రశ్నించారు. డీపీఆర్ వచ్చాక ఎక్కడ రిటర్నింగ్ వాల్ కట్టాలో తెలుస్తుంది.. ఎవరికి అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత తమ ప్రభుత్వందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పదేళ్లు తెలంగాణ అభివృద్ధి కుంటు పడింది.. అభివృద్ధిలో తెలంగాణ మార్పు చూస్తారు.. తెలంగాణ రైజింగ్ గా ముందుకు వెళ్తుందని తెలిపారు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని పేర్కొన్నారు. కిషన్ రెడ్డి కాళ్ళకు సాక్సులు వేసుకొని నిద్రపోయారు.. అంటే అక్కడ ఎన్ని దోమలు ఉన్నాయో అర్థం అవుతుంది.. బీజేపీ, బీఆర్ఎస్ ఎవరికి ఆపద వచ్చినా ఒకరిని ఒకరు పరస్పరం ఆదుకుంటున్నారని పీసీసీ చీఫ్ తెలిపారు.

**కేటీఆర్‌ను కాపాడడానికే బీజేపీ డ్రామాలు...**

భవిష్యత్ తరాల కోసమే మూసీ పునరుజ్జీవానికి శ్రీకారం చుట్టామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. సీఎం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించాలని కోరారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమది బుల్డోజర్ ప్రభుత్వం కాదని.. ఆ తరహా ప్రభుత్వం యూపీలో ఉందన్నారు. మోడీ ఆదేశిస్తే.. యోగీ పాటిస్తారని వ్యాఖ్యానించారు. లగచర్ల ఘటనలో కేటీఆర్ తప్పు బహిర్గతమైందన్నారు. 'కేటీఆర్‌ను కాపాడడానికే మూసీపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ డ్రామాలాడుతున్నాయి. ప్రజల్లో వ్యతిరేకత బీఆర్ఎస్ నేతలు సృష్టించిన కట్టుకథ. అద్భుతంగా పరిపాలన చేస్తున్న ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఎందుకు వస్తుంది? మూసీ పరివాహక ప్రాంతంలో ఒక్క రోజు నిద్రతో ఏం తెలుసుకున్నారో బీజేపీ నేతలు చెప్పాలి. ఎవరు అడ్డుపడినా మూసీ పునరుజ్జీవం ఆగదు. మూసీ పునరుజ్జీవంలో ఇళ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇస్తాం. సబర్మతిపై లేని అభ్యంతరం మూసీపై ఎందుకు? మార్పుకోసమే ప్రజలు అధికారం ఇచ్చారు. ఆ మార్పును చూపించబోతున్నాం. తెలంగాణ అభివృద్ధి విషయంలో మరో మాట లేదు. మూసీ పునరుజ్జీవంలో నష్టపోయిన వారిని ఆదుకుంటాం. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే. ఒకరికొకరు సాయం చేసుకుంటున్నారు. కేటీఆర్‌పై వస్తున్న ఆరోపణలను పక్కదారి పట్టించడానికే బీజేపీ మూసీ నిద్ర నాటకమాడింది. మూసీ పునరుజ్జీవానికి సలహాలు, సూచనలు ఇస్తే తీసుకుంటాం. బీఆర్ఎస్ మాదిరిగా మాది నియంతృత్వ ప్రభుత్వం కాదు. హైదరాబాద్‌ను ప్రపంచ మహానగరాల సరసన చేర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర విజన్ ఉంది' అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.



# వీరుల గడ్డలో విద్రోహులు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి విమర్శించారు. ఆటో డ్రైవర్‌గా ఉన్న ఏక్‌నాథ్ షిండేను మంత్రి వరకు బాలాసాహెబ్ కుటుంబం తీసుకువచ్చిందని.. సొంత కుమారైను కాదని అజిత్ పవార్‌ను శరద్ పవార్ ఉప ముఖ్యమంత్రి చేశారని.. అశోక్ చవాన్ ఆయన తండ్రి శంకర్ రావు చౌహాన్‌ను కాంగ్రెస్ పార్టీ.. గాంధీ కుటుంబం ముఖ్యమంత్రులుగా చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆ ముగ్గురు విద్రోహులుగా మారి వీరుల నేలను అవమానాలపాలు చేశారని సీఎం రేవంత్ మండిపడ్డారు. తెలంగాణలో తమ ప్రభుత్వం 50 రోజుల్లోనే రూ. 18 వేల కోట్లను రైతుల రుణమాఫీకి వారి ఖాతాల్లో వేసిందని తెలిపారు. మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతులకు రూ. 3 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణలో రుణమాఫీతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. రూ.500కే సిలిండర్.. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న నయాగామ్ శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మీనల్ పాటిల్ ఖత్‌గావ్‌కర్, భోకర్ అభ్యర్థి తిరుపతి కదమ్ కొండేకర్, దక్షిణ సోలాపూర్ అభ్యర్థి చేతన్ నరొటే, నాందేడ్ లోక్‌సభ ఉప ఎన్నికకు సంబంధించి కాంగ్రెస్ అభ్యర్థి రవీంద్ర చౌహాన్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో గ్రూప్-3 పరీక్షలు ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

తెలంగాణ వ్యాప్తంగా గ్రూప్3 పరీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. 1,365 గ్రూప్3 సర్వీసుల పోస్టుల భర్తీకి రాతపరీక్షలు నిర్వహిస్తున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్1 పరీక్ష, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్2 ఉంటుంది. 18న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్3 పరీక్ష నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ తెలిపింది. గ్రూప్3 పోస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా 5.36 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష ప్రారంభానికి ముందు కేంద్రాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించేముందు గుర్తింపు కార్డులను తనిఖీ చేసి పంపించారు. ఆలస్యంగా వచ్చిన పలువురిని అధికారులు అనుమతించలేదు.



# రెండు రోజులు కనపడకుంటే ఇంత రాద్ధాంతామా?

(మొదటి పేజీ తరువాయి)

కొడుకు నటసార్వభౌముడన్నారు. ఢిల్లీకి పోయి ఇద్దరు ఒక్కటయ్యారని మండిపడ్డారు. కేటీఆర్ ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ హైకమాండ్ ని కలిశారని కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుని ఇలానే నీరు గార్చారని గుర్తుచేశారు. ఫోన్ ట్యాపింగ్ అనేది సిరిసిల్ల కేంద్రంగా జరిగిందని తెలిపారు. కేటీఆర్ కి తెలియకుండా ఇది జరుగుతుందా? అని ప్రశ్నించారు. అప్పుడు, ఇప్పుడు సీఎం కేటీఆరే అన్నారు. దీపావళి బాంబులు ఎక్కడికి పోయాయి అని ప్రశ్నించారు. ఈ ఫార్ములా కేసు, ధరణి కేసు, జన్వాడ ఫామ్ హౌస్ కేసు, డ్రగ్స్ కేసు ఇవన్నీ ఎక్కడికి పోయాయన్నారు. జనాలని, మీడియాని కాంగ్రెస్, బీఆర్ఎస్ వాళ్ళు పిచోళ్ళు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణకి ఇద్దరు ముఖ్యమంత్రులు ఒకటి రేవంత్ రెడ్డి, రెండు కేటీఆర్ అన్నారు. కేటీఆర్ కి బండి సంజయ్ సవాల్ చేశారు. రేవంత్ కుటుంబానికి, కేసీఆర్ కుటుంబానికి సంబంధం లేదని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా అన్నారు. నేను నిరూపిస్తా...మీరు రేడినా అన్నారు. తెలంగాణలో ఆర్కే పాలన నడుస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీని అడ్డుకోవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి నాటకాలు ఆడుతున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీని తెలంగాణలో బ్యాన్ చేయాలన్నారు. విధ్వంసాలు చేసి ఏదో రకంగా తెలంగాణలో అధికారంలో రావాలని బీజేపీ చూస్తోందన్నారు. లగచర్ల విషయంలోనూ బీఆర్ఎస్ ఇదే చేసిందన్నారు. చేతగాని ముఖ్యమంత్రి ఉన్నందుకు ఇలా జరుగుతుందన్నారు. మూసీ ప్రక్షాలనకు మేం వ్యతిరేకం కాదన్నారు. కానీ మూసీ పేరుతో లక్షల కోట్లు దోచుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు..దీనికి మేం వ్యతిరేకం అన్నాఉ. పేదల ఇండ్లు కూల్చవద్దు అని మేం డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవిపై బండి మాట్లాడుతూ.. నేను కేంద్ర మంత్రిని నాకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చే అవకాశం లేదన్నారు. బీజేపీ సభ్యత్వం గతంలో కంటే ఎక్కువగా అయ్యిందన్నారు. ధాన్యం కొనుగోలు చేయట్లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు టార్గెట్ పెట్టుకుందని తెలిపారు. ప్రభుత్వం ధాన్యం కొనకపోవడంతో దళారులకు తక్కువ ధరకు రైతులు అమ్ముకున్నారన్నారు. ఎన్నికల సమయంలో ధాన్యానికి 500 బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకే అని అంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వం ప్లాన్ ప్రకారం కొనుగోళ్లు ఆలస్యం చేస్తుందన్నారు. ఒక 50 శాతం మందికే బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే ధాన్యం సజావుగా కొనసాగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు సజావుగా సాగితే ముక్కు నేలకు రాస్తా మీరు రేడినా అని ప్రభుత్వానికి బండి సంజయ్ సవాల్ విసిరారు. తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తారా? అని ప్రశ్నించారు. రైతు భరోసా లేదు..కౌలు రైతులకు సహాయం లేదన్నారు. రైతులకు బోనస్ లేదన్నారు. దళారి వ్యవస్థను కాంగ్రెస్ ప్రోత్సహిస్తుందన్నారు. దళారుల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ తీసుకుంటుందని తెలిపారు. రైతు సమస్యను పట్టించుకోకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. లగచర్ల ఫార్మసిటికి మేం వ్యతిరేకం కాదన్నారు. కానీ రైతులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. రైతుల గురించి ఆలోచించకుండా దౌర్జన్యం చేస్తే ఇది రాచరిక పాలనా..? అని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ కూడా ఇలానే చేసిందన్నారు. ఇది కూడా టాపిక్ డైవర్షన్ కోసమే కాంగ్రెస్, బీఆర్ఎస్ చేస్తున్నాయన్నారు.





## ప్రమాదవ శాత్తు వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

ప్రమాదవ శాత్తు వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన తిమ్మాపూర్ మండలం లోని గొల్లపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసు కుంది ఎస్ ఐ తాండ్ర వివేక్ మధ్యానం సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని రిస్క్ టీంతో బయటకు తీసి వివరాలు వెల్లడించారు తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గమానికి చెందిన రచకట్ల కిషన్ (42)ప్రమాదవ శాత్తు వ్యవసాయబావిలో పడి మృతి చెందాడని తెలిపారు మృతునికి భార్య ఇద్దరు కుమా ర్తెలు ఉన్నారని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ తెలిపారు

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్3 తొలి రోజు పరీక్షలు

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**

వేములవాడ అర్బన్ అగ్రహారం డిగ్రీ కళాశాల మరియు పాలిటెక్నిక్ కళాశాలలో తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని పాలిటెక్నిక్ కాలేజీలో 288 మందికి మరియు డిగ్రీ కళాశాల లో 384 మందికి పరీక్ష హాజరు కోసం ఏర్పాటు చేశామని పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించమని మరియు పరీక్షకు అరగంట ముందే గేట్లు మూసి వేయబడునని విధిగా ప్రభు త్వం గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని తెలిపారు.



## ఈనెల 20న వేములవాడలో సీఎం రేవంత్ పర్యటన

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**

వేములవాడలో ఈ నెల 20న సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈసందర్భంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్, పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తున్నారు.సిఎం సందర్శించే చైర్మన్ గెస్ట్ హౌజ్ ,శంఖు స్థాప నలు, ప్రారంభోత్సవాలు చేసే ప్రాంతాలను పరిశీలిం చారు. ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. సమావేశం జరిగే హల్ లో విద్యుత్ ఇబ్బందులు అదేవిధంగా మైక్ సౌండ్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవా లని అధికారు లను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించే ఎన్టీఆర్ అతిథి గృహంలో మార్పులు చేయాల్సిన అంశాల పై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలపై ప్రత్యేక బద్రత చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ని కోరారు మంత్రి పొన్నం ప్రభాకర్.



# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల:**



ఈ నెల 20 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు రాకుండా పకడ్బం దీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహిం చారు.సోమవారం సాయంత్రం లోగా హెలీప్యాడ్ సిద్ధం చేయాలని ఆర్ & బి శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. షామియానా, బారికేడింగ్ చేసి భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. సానిటేషన్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషన ర్లను ఆదేశించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లు సమకూర్చాలని, ఒక్కో గ్యాలరీలో మానిటరింగ్ చేసేందుకు ఒక మండల స్థాయి అధికారి ఉంటారని పేర్కొన్నారు. బహిరంగ సభ కోసం బస్సులను సమకూర్చాలని సూచించారు. వీఐపీ, దయాస్, డ్యూటీ, రిసెప్షన్, మీడియా, తదితర పాస్ లను సిద్ధం చేయాలని ఆదేశించారు. గెస్ట్ హౌస్ లో సదుపాయాలు, శ్రీ రా జరాజేశ్వర స్వామి దర్శన ఏర్పాట్లను, భోజన వసతి, ఇతర అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసే ఏర్పాట్ల ను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అంబులెన్స్, బ్లడ్, నిపుణులైన వైద్యులు అందుబా టులో ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారు లు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటన ను విజయవంతం చేసేలా చూడాలన్నారు.సమీక్షలో ఆర్డీఓ లు వెంకట ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్, సిరిసిల్ల డీఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి, ఆర్&బి ఈఈ బాపురెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.వసంత రావు, సీపీఓ శ్రీనివాస చారి, మున్సిపల్ కమీషనర్లు లావణ్య, అన్వేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్ కు వెలిచాల జగపతిరావు పేరు పెట్టాలి

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**



సుదీర్ఘ కాలం పాటు ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా మార్క్ ఫెడ్ చైర్మన్ గా పని చేసి ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించిన, కరీంనగర్ అభివృద్ధికి అహర్ని శలు కృషిచేసిన ప్రముఖ తెలంగాణ ఉద్యమకారు లు కాంగ్రెస్ సీనియర్ నేత దివంగత నాయకుడు వెలిచాల జగపతిరావు పేరును కరీంనగర్ లోని మానేరు రివర్ ఫ్రంట్ కు పెట్టాలని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ వై సునీల్ రావు తో పాటు పలువురు ముఖ్య నేతలకు వెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండి ఖషిద్, పులి నరసింహారావు డైరె క్టర్ చిందం శ్రీనివాస్ వినతి పత్రాలు అందజేశారు. తిమ్మాపూర్ లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు, కరీంనగర్లో గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావుకు వినతి పత్రాలు అందజేశారు. జగపతిరావు అందించిన సేవలకు గానూ మానేరు రివర్ ఫ్రంట్ కు ఆయన పేరు పెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కరీంనగర్ నగర పరిధిలో జగపతిరావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలాన్ని కేటాయించాలని కోరారు.

జగపతిరావు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపించారని పేర్కొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయిం చాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో జగపతిరావు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమా లను ప్రతిష్టాత్మకంగా చేపట్టారని వివరించారు. మార్క్ ఫెడ్ చైర్మన్ గా రైతుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేశారని, వారి అభ్యున్నతికి అనేక విప్లవాత్మక కార్యక్రమాలను రూపొందించి అమలు చేసిన ఘనత జగపతి రావుకే దక్కుతుందని పేర్కొన్నారు.జగపతి రావు 1972 నుంచి 1977 వరకు జగిత్యాల నియో జకవర్గంలో ఎమ్మెల్యేగా, 1978 నుంచి 1984 వరకు ఎమ్మెల్సీగా, 1989 నుంచి 1994 వరకు కరీంనగర్ ఎమ్మెల్యేగా పనిచేశారని తెలిపారు. జగపతిరావు కాంగ్రెస్ పార్టీ చాలా సీనియర్ నేత, డైనమిక్ లీడర్ అని పేర్కొన్నారు. అనేక బృహత్తరమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని, కరీంనగర్ ప్రజలు ఆయనను ప్రజాబంధు అని పేరు గడించారని గుర్తు చేశారు. అదేవిధంగా మాజీ మేయర్ డి. శం కర్,మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ షమీ, కాంగ్రెస్ సీనియర్ నేత ఆకారపు భాస్కర్ రెడ్డికి కూడా వెలిచాల సాధన సమితి ప్రతినిధులు వినతిపత్రాలు అందజేశా రు. వారు కూడా తమ వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

## వేములవాడలో ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**



వేములవాడ పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు గుండె వైద్య చికిత్సలు చేసిన వైద్యులుమె డికవర్ హాస్పిటల్ కరీంనగర్ & మాతృ శ్రీ హాస్పి టల్ వేములవాడ వారి సౌజన్యంతో నిర్వహణవైద్య శిబిరం విజయవంతం చేసిన ప్రజలకు డాక్టర్ చికోటి సంతోష్ కుమార్ కృతజ్ఞతలుమెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ & మాతృ శ్రీ హాస్పిటల్ వేములవాడ వారి ఆధ్వర్యంలో నేడు ఆదివారం పట్టణంలోని మాతృశ్రీ హాస్పిటల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించినట్లు మాతృ శ్రీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ శిబిరంలో వేములవాడ పట్టణంతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొని గుండె, ఈసీజీ, 2డి ఎకో మొదలగు పరీక్షలు నిర్వహించుకుని అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. కరీంనగర్ హైదరాబాద్ లాంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా పట్టణంలోనే అధునాతన సౌకర్యాలతో మాతృశ్రీ ఆసుపత్రి ఏర్పాటు చేసినట్లు వివరించారు. కావున స్థానిక ప్రజలు ఆస్పత్రి వైద్య సేవలు సద్వి నియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ కరీంనగర్ ఆసుపత్రి వైద్య బృందం సిబ్బంది, మాతృశ్రీ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# పోగుల లత హత్య పై న్యాయం జరిగేంత వరకు పోరాడుదాం

**సంస్మరణ సభలో ప్రతిన బూనిన ప్రజా సంఘాలు**

**లత చిత్ర పటానికి ఘన నివాళి**

**ప్రజా భూమి ప్రతినిధి సారంగాపూర్:**



మండలం రేచపల్లి గ్రామానికి చెందిన పోగుల లత. వరకట్న వేధింపుల హింసతో హత్యకు గురైన పోగుల (సంద) లత మృతి పట్ల సరైన విచారణ జరిగి చట్టపరం గా పూర్తి స్థాయి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేద్దామని శనివారం రేచపల్లి లో జరిగిన పోగుల లత సంస్మరణ సభలో మహిళా సంఘాల, ప్రజా సంఘాల, హక్కుల సంఘాల ప్రతినిధులు ప్రతిన బూనారు. రేచపల్లి గ్రామానికి చెందిన పోగుల లత ఈనెల 8న నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం రేగోజి పేట లో వరకట్న హత్యకు గురైన సంగతి తెలిసిందే... ఆమె పెద్ద కర్మ కార్య క్రమాన్ని శనివారం రేచపల్లి గ్రామం లోని మృతురాలి తల్లిదండ్రులు పోగుల రాజేశం మల్లేశ్వరి ల గృహంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా హాజరైన మహిళా సంఘాల, ప్రజా సంఘాల, హక్కుల సంఘాల ప్రతినిధులు పోగుల (సంద) లత చిత్ర పటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. మౌనం పాటించి పోగుల (సంద) లత కి జోహార్లు అర్పించారు. హత్య పట్ల పోలీసులు సరైన విచారణ జరిపి చట్టబద్ధంగా సరైన న్యాయం జరిగేంత వరకు కలిసి కట్టుగా అందరం కృషి చేద్దామ ని నిర్ణయించారు. ప్రత్యేక కమిటి ఏర్పాటు చేసుకొని ప్రాథమిక సమాచారంతో హత్య జరిగిన గ్రామం లో నిజ నిర్ధారణ జరిపి పోలీస్, ఇతర ఉన్నతాధికా రులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వాలకు నివేదిక అందజేయాలని నిర్ణయించారు. ఇక ముందు ఎక్కడ కూడా ఇలాంటి హత్యలు, వరకట్న వేధింపులు, గృహ హింసలు జరుగకుండా ఉండేందుకు హంతకులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని పోలీసులను, ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. లత హత్యను ఆత్మ హత్య గా చిత్రీకరించిన వారిని, హంతకులకు అండగా ఉన్న దళారీ మాఫియా ను వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి, సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి,చైతన్య మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ శ్రీ దేవి హొటార్కర్, రాష్ట్ర నాయకురాలు కే.శ్రీదేవి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్గొండ పద్మ, పౌర హక్కుల సంఘం నేతలు పుల్ల సుచరిత, బొడ్డుపల్లి రవి, కడ రాజన్న, రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షు డు మునిమడుగుల మల్లన్న, దళిత లిబరేషన్ ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ రామిల్ల బాపు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గాండ్ల మల్లేశం, నాయకులు గుమ్మడి కొమురయ్య, సామాజిక కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు పెండ్లి మల్లన్న, ఎరుకల రాజన్న, పొన్నం రాజ మల్లయ్య, బాలసాని రాజయ్య, వెల్గొండ లచ్చయ్య, దేవి సత్యం, సమ్ము రాజయ్య, జె.పోచం, బి.సత్యం, ఎ.సారయ్య, గంట సత్యం తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రారంభాలపై కాదు ప్రజా అభివృద్ధి పై దృష్టి పెట్టాలి

**ప్రజా భూమి ఇల్లంతకుంట:**

మండలంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్ మాట్లాడు తూ మండలంలో అభివృద్ధి పనులు ఒక అడుగు ముందుకు వేస్తే పది అడుగులు వెనుకకు వెళ్తున్నా యంటూ ఎద్దేవా చేశారు. మండలంలో జరిగే చిన్న చిన్న కార్యక్రమాలకు ప్రతీసారి వారం రోజులు హడావుడి చేస్తూ అభివృద్ధి విషయంలో మాత్రం ఆ హడావుడి పనులు విస్మరించడం పరిపాటిగా మారిం దన్నారు. మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు, 50 పడకల ఆసుపత్రి నిర్మాణం హామీలను గాలికి వదిలివేసి విగ్రహ శంకుస్థాపనలు, ప్రారంభలపై ఆసక్తి చూపించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. పేదలకు ఇండ్ల పంపిణీ, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, మహిళలకు 2500, నూతన పింఛన్ల నమోదు, కల్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం ఇస్తా మని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా డిక్లరేషన్లు, గ్యారంటీల పేరుతో గారడీ చేస్తున్నారని విమర్శించా రు. ప్రభుత్వం ఏర్పాటు చేసి 11 నెలలు గడుస్తున్నా మండలంలో అభివృద్ధి పనులకు మోక్షం లేదని,ఎ క్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్టు ఎలాంటి కదలిక లేకుండా ఆగిపోయిందన్నారు. కాంగ్రెస్ అంటేనే పైరవీలు, సొంత ఎజెండా, నాయకుల వ్యక్తిగత అభి వృద్ధి అని కాకుండా ప్రజల అభివృద్ధిపై దృష్టి పెట్టా లని సూచించాలని లేదా మండల ప్రజలు కాంగ్రెస్ నాయకులను అభివృద్ధి, హామీల అమలు పట్ల నిలదీసే సమయం త్వరలోనే రానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాష్ట్ర మ్యాకాల మల్లేశం వజ్జేపల్లి శ్రీకాంత్ చిమ్మన గుట్టు శ్రీనివాస్ గురుముట్ల ప్రశాంత్ ఈదుల మల్ రెడ్డి దాసరి ప్రకాష్ సొల్లు రాకేష్ ఓరగంటి రాజశేఖర్ పాల్గొన్నారు



## గ్రూప్3 పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

**ప్రజాభూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల:**

జిల్లాలో పరిధిలో ఉన్న 25 గ్రూప్ 3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేసామని పరీక్ష కేంద్రాల వద్ద ,రూట్ లలో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి,ఎస్.ఐ స్థాయి అధికారులను నియమించ మని అన్నారు.సిరిసిల్ల,వేములవాడ పట్టణంలోని పలు పరీక్ష కేంద్రలను పరిశీలించి బందోబస్తు లో ఉన్న అధికారులకు పలు సూచలు చేశారు. ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

## నేరెళ్ల బాధితులపై చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలి

**ప్రజాభూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల:**

నేరెళ్ల ఘటన కేటీఆర్ ప్రమేయం లేకుండా జరి గిందని మాజీ సర్పంచుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు మాట్ల మధు అన్నారు శనివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో కేకే మహేందర్ రెడ్డి మాటలను ఖండిస్తూ సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్ల మధు మాట్లాడుతూ, బాధితులకు అప్పటి ప్ర భుత్వం ఎంతో కొంత సాయం చేసిందన్నారు నేరెళ్ల ఘటనకు బాధ్యులైన వారిని సస్పెండ్ చేసారని గుర్తు చేశారు. కేకే మహేందర్ రెడ్డి, రేవంత్ రెడ్డి లు నేరెళ్ల బాధితులను రాజకీయంగా వాడుకున్నారే తప్ప, బాధితులకు చేసింది ఏం లేదన్నారు. మా కేటీఆర్,ఎ వరికి అన్యాయం చేసే వ్యక్తి కాదని, కేటీఆర్ పై చిల్లర మిల్లర మాటలు మాట్లాడితే ఊరుకోమని తెలిపారు. కేటీఆర్ కడిగిన ఆణిముత్యమని, కల్లబొల్లి మాటలు మానుకోవాలని హెచ్చరించారు, ఈ సమావేశంలో మాట్ల మధు, మెంగని మనోహర్, సబ్బని హరీష్, కంచర్ల రవి గౌడ్ , చిలువేరి చిరంజీవి, గొడిశేల ఎల్ల య్య, గుండు ప్రేమ్ కుమార్, జహంగీర్, నిరటి బాబు తదతరులు పాల్గొన్నారు



## కొనుగోలు కేంద్రాలు వెలవెలబోతున్నాయి

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ రూరల్:**



వేములవాడ రూరల్ నూకలమర్రి గ్రామములో ఈ సమయానికి ధాన్యంతో కల కళకళలాడాల్సిన కొనుగోలు కేంద్రాలు వెలవెల బోతున్నాయి. రైతులు కోతలు ప్రారంభించినప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడంతో రైస్ మిల్లర్లకు తక్కువ ధరకు అమ్ముకున్నారు. ప్రస్తుతం కేంద్రంలో కూడా తాలు పేరిట అధిక కాంట వేయడంతో రైతులు నష్టాలు పాలవుతున్నారు. రైతులు నేరుగా రైస్ మిల్ల ర్లను ఆశ్రయించడంతో కొనుగోలు కేంద్రాలు వెలవె లబోతున్నాయి.



## నేడు ప్రజావాణి రద్దు..

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 వ తేదీన జిల్లా పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా, అలాగే ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా స్థాయి అధికారులు నిమగ్నం అవుతున్న సందర్భంగా ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలు గమనించ గలరని కోరారు.



## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఆరేపల్లి మోహన్

**ప్రజా భూమి ప్రతినిధి, బెజ్జంకి :**

మహారాష్ట్ర ఎన్నికల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం నాందేడ్ లో మైనార్టీ నాయకులతో చర్చలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులను ఏఐసీసీ పూర్తి స్థాయిలో వినియోగించుకుంటోంది.మరాఠ్వాడ పరిధిలోని 48 నియోజకవర్గాలకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని సీనియర్ పరిశీలకులుగా ఏఐసీసీ నియమించింది.దీంతో ఉత్తమ్ ఆయా నియోజకవర్గాల నేతలతో నిరంతరం సమీక్షలు జరపుతూ,తిరుగుబాటు అభ్యర్థులను బుజ్జగిస్తూ పరిస్థితిని చక్కదిద్దుతూ వస్తున్నారు.ఇక్కడి ప్రచారంలో మంత్రులుపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ లతో మాజీ ప్రభుత్వ విప్, మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పాల్గొన్నారు

## హృదయ విరులు కవితా సంపుటి పుస్తక ఆవిష్కరణ

### కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు నాళేశ్వరం శంకరం

**ప్రజా భూమి ప్రతినిధి బెజ్జంకి:**

భిన్నమైన అంశాలతో, వైవిద్యమైన కవితలతో కూడినది హృదయ విరులు కవితా సంపుటియని కేంద్ర సాహిత్య అకాడమీ అడ్వైజరీ బోర్డు సభ్యులు, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు నాళేశ్వరం శంకరం అన్నారు.భవానీ సాహిత్య వేదికపై వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన ఆదివారం రోజున స్థానిక ఫిలిం భవన్ లో జరిగిన సాహిత్య సభకు ముఖ్య అతిథిగా హాజరై వర్ధమాన కవయిత్రి మాంకాలి సుగుణ రచించిన హృదయ విరులు కవితా సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక అంశాలు,దేశభక్తి, అనుబంధాలు,కుటుంబ సంబంధాలతో పాటు కార్మికులు,రైతులు,సైనికులు, ప్రకృతి తదితర అంశాలు కవితా సంపుటిలో చోటు చేసుకున్నాయని,తన మనసులో కలిగిన భావాలను అక్షరాలుగా కూర్చి కవితలుగా అందించిందని అన్నారు.విశిష్ట అతిథిగా హాజరైన సినీగీత రచయిత,నటులు, గాయకులు తెలుగు విశ్వవిద్యాలయం బంగారు పతక గ్రహీత సాదనాల వేంకటస్వామి నాయుడు మాట్లాడుతూ ప్రగతిశీల భావాలతో,సామాజిక బాధ్యతతో,ప్రకృతి పట్ల ఎనలేని మమకారంతో రాసిన కవితల సమాహారమే హృదయ విరులు అని,కవులు అధ్యయనంతో తమ కవిత్వాన్ని మెరుగుపరుచుకోవాలని అన్నారు.



గౌరవ అతిథులుగా హాజరైన ముల్కనూర్ మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ సుగుణ హృదయం నుండి విరిసిన విరులే ఈ కవితలని అన్నారు.తెలంగాణ తెలుగు భాషా సంక్షణ సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి కిషన్ మాట్లాడుతూ హృదయ విరులు అందరూ చదవాలని కోరుతూ కవయిత్రికి అభినందనలు తెలిపారు.కవయిత్రి పబ్బ జ్యోతిలక్ష్మి ఆహ్వానం పలికిన సభలో నీలగిరి అనిత పుస్తకాన్ని సమీక్షించారు.కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు కొత్త అనిల్ కుమార్, తెరవే ప్రధాన కార్యదర్శి దామరకుంట శంకరయ్య, ప్రముఖ కథా రచయిత బి.వి.యన్.స్వామి,ముదుగంటి సుధాకర్ రెడ్డి,బాల సాహితీవేత్త పెందోట వెంకటేశ్వర్లు,డా.నేదునూరి వెంకటేశ్వర్లు,బోయిని సంపత్, రాము ఇటిక్యాల్,జనగాని యుగంధర్,కోరుకంటి శశి కిరణ్మయి, యోగాచార్య సంపత్ కుమార్,పాక రాంమోహన్,తడిగొప్పుల కుమారస్వామి,వెల్మల జయపాల్ రెడ్డి,కసిరెడ్డి జలంధర్ రెడ్డి,మానుపాటి రాజయ్య,మాసం సీమ,పెద్దిరాజు సత్యనారాయణ రాజు,నడిమెట్ల రామయ్య,రాపర్తి వెంకటేశ్వర్లు కవయిత్రి కుటుంబ సభ్యులు,బంధు మిత్రులు హాజరయ్యారు.



## ఆదర్శ హాస్పిటల్ వారి ఆద్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్


**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామ శివారులో గల తడికల్ గ్రామంలో ఆదర్శ హాస్పిటల్ వారి ఆద్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఆదర్శ హాస్పిటల్ ఎమ్ డి సత్యనారాయణ రెడ్డి గారి తండ్రి సదాశివరెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ రోజు ఫైనల్ మ్యాచ్ కావడంతో ముఖ్య అతిథిగా మానకొడూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను ఆహ్వానించారు గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసి విన్నర్ గా గెలుపొందిన మిగిలిపాలెం టీంకు ఇరవై వేల రూపాయలు, రన్నర్ టీంకు పది వేల రూపాయలు చెక్కును అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలవల్ల మానసికొల్లాసం పెరుగుతుందని గెలుపోటములు సహజమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రాజన్న ఆలయ దర్శనంలో స్వల్ప మార్పులు

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈనెల 20న బుధవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి విచ్చేస్తున్నందున, భద్రతా ఏర్పాట్ల దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం అర్జిత సేవలలో ఆలయ అధికారులు స్వల్ప మార్పులు చేశారు. తేది:20.11.2024,బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం 1:00 వరకు సర్వ దర్శనం, కోడె మ్రొక్కుబడి, భక్తులచే నిర్వహించబడు అభిషేకములు నిలిపివేశారు. తిరిగి మధ్యాహ్నం 01:00 గంట నుండి శ్రీ స్వామి వారి దర్శనం, కోడె మ్రొక్కుబడి చేసుకొను భక్తులకు ఆలయ తూర్పు రాజగోపురం వద్ద నుండి ప్రవేశం ఏర్పాటు చేయనైనది. సంబంధిత కోడె టికెట్లు తూర్పు రాజగోపురం ముందు భాగం లో గల ప్రత్యేక కోడె కౌంటర్ నందు ఏర్పాటు చేశారు. స్వామి వారికి అన్నపూజలు మధ్యాహ్నం గం.01:30 నుండి నిర్వహించబడును. భద్రతా కారణాల దృష్ట్యా తేది:20.11.2024, బుధవారం రోజున సాయంత్రం 04:00 గంటల వరకు ఆలయ పశ్చిమ వైపు నుండి భక్తులకు ప్రవేశం నిలిపివేశారు. భక్తులందరూ సహకరించగలరని ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానము, వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా

ప్రెస్ నోట్

తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారు తేది:20.11.2024, బుధవారం రోజున ఉదయం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేస్తున్నందున, భద్రతా ఏర్పాట్ల దృష్ట్యా భక్తుల సౌలభ్యార్థం అర్జిత సేవల యందు ఈ క్రింది విధముగా స్వల్ప మార్పులు చేయబడును.

**తేది:20.11.2024, బుధవారం రోజున ఉదయం నుండి మధ్యాహ్నం గం.01:00 వరకు సర్వ దర్శనం, కోడె మ్రొక్కుబడి మరియు భక్తులచే నిర్వహించబడు అభిషేకములు నిలుపుదల చేయనైనది. తిరిగి మధ్యాహ్నం 01:00 గంటల నుండి శ్రీ స్వామి వారి దర్శనం, కోడె మ్రొక్కుబడి చేసుకొను భక్తులకు ఆలయ తూర్పు రాజగోపురం వద్ద నుండి ప్రవేశం ఏర్పాటు చేయనైనది. సంబంధిత కోడె టికెట్లు తూర్పు రాజగోపురం ముందు భాగం లో గల ప్రత్యేక కోడె కౌంటర్ నందు ఇవ్వబడును. స్వామి వారికి అన్నపూజలు మధ్యాహ్నం గం.01:30 నుండి ఇవ్వబడును.**

భద్రతా కారణాల దృష్ట్యా తేది:20.11.2024, బుధవారం రోజున సాయంత్రం 04:00 గంటల వరకు ఆలయ పశ్చిమ వైపు నుండి భక్తులకు ప్రవేశం నిలుపుదల చేయనైనది. భక్తులందరూ సహకరించగలరని కోరనైనది.

సం/-
కార్యనిర్వహణాధికారి

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సీపీఎం మాత్రమే

**ప్రజా భూమి ప్రతినిధి, బెజ్జంకి :**




ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా నేనని, ప్రజా పోరాటాల ద్వారానే అనేక హక్కులు ప్రజలకు సిద్ధించాయని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం రానున్న రోజుల్లో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. సిపిఎం బెజ్జంకి మండల మూడవ మహాసభలు బెజ్జంకిలో జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చాయని వాటిని అమలు చేయడంలో పాలకులు వైఫల్యం చెందుతున్నారని ఇచ్చిన మాటలను తుంగలో తొక్కి ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ సమస్యలను పట్టించుకోవడంలేదని ఈ సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో బలమైన ప్రజా ఉద్యమాలు పోరాటాల నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని కానీ కొనుగోలు మాత్రం నత్తనడకనగా నడుస్తున్నాయని వేగంగా సాగడం లేదని వెంటనే కొనుగోలు వేగవంతం చేసి ప్రభుత్వం నిర్ణయించిన ధరను ఎలాంటి కోతలు విధించకుండా రైతాంగానికి అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య, కులాలు, మతాల పేరుతో విభజనలు తీసుకువస్తూ ప్రజల ఐక్యతకు విఘాతం కలిగిస్తున్నారని ఫలితంగా లౌకిక దేశమైన భారతదేశంలో ప్రజల మధ్య ఆందోళనలు రేకెత్తుతున్నాయని ఇది దేశ ప్రయోజనాలకు నష్టదాయకమన్నారు.కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకువచ్చి పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను హరించివేసి పెట్టుబడుదారులకి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్పు చేశారని ఆ చట్టాలను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఈ కొత్తగా వచ్చిన కార్మిక చట్టాలు అమలు అయితే కార్మికులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని పని గంటల భారం పెరుగుతుందని కనీస వేతనాలు అమలు కాకుండా సమస్యల పరిష్కారం కోసం సంఘాలు పెట్టుకోకుండా ఐక్యంగా పోరాటాలు చేయకుండా ఈ చట్టాలు కార్మికులకు నష్టం చేకూరుస్తాయని ఈ చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో దళితులు గిరిజనులు మైనార్టీలు మహిళలపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని బెంగాల్లో మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన ఉదంతాలు వెలుగులోకి వస్తున్నాయని దళితులపై దాడులు మహిళలపై హత్యలు అత్యాచారాలు మైనార్టీలపై దాడులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అరికట్ట లేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలపై దాడి చేస్తూ అనేక మార్పులు తీసుకువస్తుందని ఈ దాడి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి హక్కులు ఉండమన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు తాకట్టుపెట్టి ఆదానీ అంబానీల కొమ్ముకాస్తున్నారని ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేసి ప్రజల ఆస్తులను పెట్టుబడుదారులకు అప్పగిస్తున్నారని భవిష్యత్తులో ప్రకృతి మొత్తాన్ని ధ్వంసం చేసి ప్రజల జీవనాన్నే చిన్నాభిన్న చేసే విధంగా విధానాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తు ధరలు పెట్రోల్ డీజిల్ తదితర వస్తువులు విపరీతంగా పెంచి పేదల పొట్టలు కొడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేటీకరణ, మతోన్మాద, సరళీకృత ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం దగ్గరికి వచ్చిందని ఇచ్చిన హామీల అమలు చేయకుండా ప్రజా సమస్యల్ని పక్కకు పెట్టి ప్రజల దృష్టిని మరల్చి కాలయాపన చేస్తున్నారని ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయలేదని రైతు రుణమాఫీ 40 శాతం మంది రైతులకు కూడా కాలేదని 60 శాతం మంది రైతులు అనేక కారణాల పేరుతో రుణమాఫీకి నోచుకోలేదని ఇదేనా ప్రజా పాలన అంటే అని ప్రశ్నించారు. రైతు భరోసా రైతులకు ఇంతవరకు ఇవ్వలేదని సబ్సిడీ గ్యాస్ అందరికీ అందడం లేదని మహిళలకు 2500 ఇప్పటికీ జమ కాలేదని ఇండ్లు ఇళ్ల స్థలాలు వుంటాయా ఇండ్ల జాడే లేదని ఈ సమస్యలన్నీ పక్కకు పెట్టి హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తూ పేద ప్రజల ఇండ్లు కూల్చి ప్రజల దృష్టిని మరల్చాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని ఇప్పటికే ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి చెలరేగుతుందని ఈ అసంతృప్తి పోరాటాల రూపం దాల్చకముందే ఇచ్చిన హామీల అమలు కోసం ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని లేని పక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. ఈ మహాసభల్లో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, బొమ్మిడి సాయికృష్ణ, సంగా ఎల్లయ్య ,బోనగిరి లింగం, బండి చంద్రయ్య,మద్ది మల్లేశం, బోనగిరి ప్రభాకర్, దుగ్యాని తిరుపతి , సత్తయ్య రాజలింగం తదితరులు పాల్గొన్నారు.



## మండలం లోని పలు వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

తిమ్మాపూర్ మండలం లోని పలు గ్రామాలలో జరిగిన వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు వీరి వెంట మండలధ్యక్షుడు మోరేపల్లి రమణారెడ్డి, కవ్వంపల్లి యువసేన జిల్లా అధ్యక్షుడు నోముల అనిల్ కుమార్ కాంగ్రెస్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,బండారి రమేష్, ఎస్ ఎల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు



## గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

**ప్రజా భూమి ప్రతినిధి గంగాధర :**

గంగాధర మండల కేంద్రంలోని మంగపేట, గ్రామం లో 10 కుటుంబాలకి నిత్యావసర సరుకుల పంపిణీ చేసినట్లు మరియు గర్శకుర్తి, ముప్పిడిపల్లి, హిమ్మత్ నగర్, ఓద్యారం గ్రామాల్లో ఆర్థిక భద్రత భరోసా లో భాగంగా ఒక్క కుటుంబానికి 1000 చొప్పున మొత్తం 70 కుటుంబాలకి 70000 రూపాయలు ఆర్థిక భరోసా అందించినట్లు నియోజకవర్గ ప్రాజెక్టు డైరెక్టర్ జోగు నరసయ్య తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ వారు అందిస్తున్న ప్రయోజనాలను ఫౌండేషన్ వాళ్ళు అందిస్తున్న భద్రతలను ప్రజలకి వివరిస్తూ గ్రామాల్లో ఉన్న తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ సెక్రటరీ పొత్తూరి సురేష్, చొప్పదండి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గజ్జెల సతీష్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల వరకు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తాం


**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు & ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు 20242026 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈరోజు వేములవాడ నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించినా వేములవాడ నియోజకవర్గ ఆడ్ హాక్ కమిటీ సభ్యులు మోతె రాజిరెడ్డి, గడ్డం రణదీర్ రెడ్డి.ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ ఆనాడు1982 లో అన్న ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల రాజకీయ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించారని ప్రజలకు ఎన్టీఆర్ గారు,చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వ హయాంలో ఎన్నో పథకాలను అందించి అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వరకు వేములవాడ నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వాలను చేపించి పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బైరగొని ప్రవీణ్ గౌడ్, ఆరే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాగుల విష్ణు ప్రసాద్

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**


వేములవాడ పట్టణం తిప్పాపురంకు చెందిన నాగుల విష్ణు ప్రసాద్ నురాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు వారికి నియామక పత్రాన్ని అందజేశారు నాగుల విష్ణు ప్రసాద్ జిల్లాలో పద్మశాలి సంఘం తో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు, విష్ణు ప్రసాద్ ప్రస్తుతం పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శిగా, కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు, ఈ సందర్భంగా నాగుల విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పద్మశాలీల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామన్నారు, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను పద్మశాలిలకు అందే విధంగా కృషి చేస్తానన్నారు, తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు రాజకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.





# నెరవేరిన మిడ్ మానేరు నిర్వాసితుల కల..

- దశాబ్ది కాలంగా ఎదురు చూస్తున్న మిడ్ మానేరు భూ నిర్వాసితులకు తీపి కబురు..*
- ఇళ్ళు, పరిహారం మంజూరు కోసం గతం లో పోరాటం చేసిన ఉద్యమనేత పొన్నం ప్రభాకర్..
- నేడు మంత్రి హోదాలో కల సాకారానికి కృషి
- మిడ్ మానేరు నిర్వాసితులకు 4696 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ఉత్తర్వుల జారీ ...
- ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి మిడ్ మానేరు నిర్వాసితులకు ఇండ్లను మంజూరు చేయాలని కోరిన కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మెల్యేలు..



**ప్రజాభూమి ప్రధాన ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలం మన్వాడ గ్రామంలో మానేరు నదిపై 2,00,000 హెక్టార్లకు సాగు నీటిని అందించడం కోసం మిడ్ మానేరు ప్రాజెక్టు కు 2005 లో కాంగ్రెస్ ప్రభుత్వ శంకుస్థాపన చేసింది.. నాటి ప్రభుత్వం సహాయంతో ప్రాజెక్టు పూర్తయినప్పటికీ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నివాసాలు కోల్పోయిన 10,683 కుటుంబాలకు గతంలో 5987 ఇండ్లు మంజూరు అయ్యాయి.. మిగతా నిర్వాసితుల పక్షాన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ గత దశాబ్ద కాలంగా రాజీలేని పోరాటం చేస్తున్నారు.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలు ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రత్యేకంగా కలిసి నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ వేములవాడ పర్యటన



లో భాగంగా వేములవాడ రాజన్న సాక్షిగా మిడ్ మానేరు భూ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేస్తామని ఐదు లక్షల రూపాయలు ప్రతి నిర్వాసితుల కుటుంబాలకు అందజేస్తామని చెప్పి మోసం చేసిన విషయాన్ని రేవంత్ రెడ్డి కి గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో నిర్వాసితులకు న్యాయం చేయాలని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరడంతో సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు మిడ్ మానేర్ నిర్వాసితులకు 4,696 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది. నిర్వాసితులకు న్యాయం చేస్తూ తెలంగాణ రాష్ట్ర సర్కార్ జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ ,కరీంనగర్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మిడ్ మానేర్ నిర్వాసితుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా కెప్టెన్ లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**

రాజ్యసభ సభ్యుడు, మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు టి.ఆర్.ఎస్. సీనియర్ నాయకులు అమరావతి సలీం ఆధ్వర్యంలో కరీంనగర్లో ఆదివారం ఘనంగా జరిగినాయి. తెలంగాణ చౌక్లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బి.ఆర్.ఎస్. జిల్లా అధ్యక్షులు జి.వి. రామక్రిష్ణరావు, నగరపాలక సంస్థ మేయర్ వై. సునీల్ రావు గారు, జెడ్పీ వైస్ చైర్మన్ గోపాల్ రావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్, బి.ఆర్.ఎస్. టౌన్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్ , టి.ఆర్.ఎస్. సీనియర్ నాయకులు అమరావతి సలీంలు, టి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేకును కట్ చేయడం జరిగినది. అనంతరం పేద విద్యార్థి చదువుకు ఆర్థిక ఇబ్బందులలో ఉన్న కరీంనగర్కు చెందిన ఈషాన్ బేగ్ ఉన్నత చదువుల కోసం అతని తల్లికి అమరావతి సలీం అందించిన ఆర్థిక సహాయం రూ. 51,000/ చెక్కును మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బి.ఆర్.ఎస్. జిల్లా అధ్యక్షులు, జి.వి. రామక్రిష్ణ రావు, జెడ్పీ వైస్ చైర్మన్ గోపాల్ రావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్, నగరపాలక సంస్థ మేయర్ సునీల్ రావు,బి.ఆర్.ఎస్. టౌన్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్ చేతుల మీదుగ అందజేశారు.అనంతరం కెప్టెన్ జన్మదిన సందర్భంగా ఇక్కడే ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని వారు ప్రారంభించారు. రోడ్ పక్కన నివసించే వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెరాస ఆవిర్భావం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కె.సి.ఆర్. వెన్నంటే ఉన్న కెప్టెన్ లక్ష్మీకాంతరావు రాష్ట్రసాధనలో కీలకపాత్ర పోషించారు. రాష్ట్ర అభివృద్ధి, జిల్లా అభివృద్ధిలో బీ.ఆర్.ఎస్. పార్టీ అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని యువతరం నాయకులకు ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి సలీంతో పాటు కార్పొరేటర్ అశోక్ రావు,టి.ఆర్.ఎస్. నాయకులు నయీం, శౌకథ్ అలి, జి.మహేందర్, ఎ.రాజు, ఫిరోజ్, నరేష్, నజీర్,నాని తదితరులు పాల్గొన్నారు.



## చిగురుమామిడి ఆర్టీసీ బస్టాండ్ పై పట్టింపేది..

- చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా ఆర్టీసీ బస్టాండ్...
- బస్టాండ్ ఉన్న వసతులు సున్నా...
- మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలంటున్న ప్రయాణికులు..
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆర్టీసీ అధికారులు...

**ప్రజాభూమి ప్రతినిధి,చిగురుమామిడి :**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ చెత్త చెదారంతో,అపరిశుభ్రతకు నిలియంగా మారుతుంది.నిత్యం వందలాది మంది ప్రయాణికులు వస్తు పోయే చిగురుమామిడి బస్టాండ్ లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో బస్టాండ్ లోకి ప్రయాణికులు రావాలంటే జంకుతున్నారు.బస్టాండ్ కు కలర్లు వేసారే తప్ప పేరు మాత్రం రాయలేకపోయారు.చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు ఎంతోమంది ప్రయాణికులు ప్రజలు వస్తూ వెళ్తుంటారు.త్రాగునీరు లేకపోవడం,కనీసం బస్టాండ్ లో మరుగుదొడ్ల వంటి సౌకర్యాలు సరిగా లేకపోవడంతో ఆర్టీసీ అధికారులు తీరిపై ప్రయాణికులు మండిపడుతున్నారు. ఆదాయంపై దృష్టి పెట్టె ఆర్టీసీ అధికారులు ప్రత్యేకదృష్టి సారించి మరుగుదొడ్లు,మూత్రశాలలను వినియోగంలోకి తీసుకు రావాలని, బస్టాండ్ లో ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.చిగురుమామిడి బస్టాండ్ కు బోర్డు రాయకపోవడంతో ప్రయాణికులు ఎక్కడ దిగాలో తెలియక అయోమయానికి గురవుతున్నమని చెబుతున్నారు. అపరిశుభ్రతతో చాలామంది ప్రయాణికులు బస్టాండులోకి వెళ్లకుండా దుకాణాల వద్ద నిలుచుండాల్సిన పరిస్థితి నెలకొంటుందని చెబుతున్నారు. నిత్యం బస్టాండ్ ముందు ఇతర ప్రైవేట్ వాహనాలు నిలిపి ఉంచడంతో బస్టాండ్ ప్రైవేట్ వాహనాలకు అడ్డగా నిలిచిపోతుందని పలువురు ఆవేదన వ్యక్తం.



## దేవాలయాల కమిటీల్లో నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలి

**మండల అధ్యక్షులు ఘర్షకుర్తి శ్రీనివాస్**

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం :**

నాయి బ్రాహ్మణులకు దేవాలయ కమిటీలలో స్థానం కలిపించాలని, ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించాలని గన్నేరువరం మండల నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు గర్శకుర్తి శ్రీనివాస్ అన్నారు. గన్నేరువరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులను ప్రత్యేకంగా గుర్తించి దేవాలయాలలో కమిటీలు సభ్యునిగా నియమించాలని అన్నారు పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్లో నాయి బ్రాహ్మణులకు గుడిలో ఉన్న ప్రాధాన్యతను గుర్తించి ప్రతి గుడిలో పాలకవర్గ సభ్యుడుగా నాయి బ్రాహ్మణులు ఉండే విధంగా జీవో ఇచ్చారని, మన తెలంగాణలో ఇప్పుడు వరకు ఎటువంటి జీవో ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాలకు నాయి బ్రాహ్మణులకు వృత్తిపరంగా ప్రత్యేకమైన సంబంధం ఉందని ఈ రాష్ట్రంలో నాయి బ్రాహ్మణులు సేవ చేయని గుడి లేదని మాకు 50 సంవత్సరాల వారికి పెన్షన్ ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే స్కీములను నాయి బ్రాహ్మణులకు వెంటనే అమలు చేయాలని ఆయాన ప్రభుత్వం న్ని డిమాండ్ చేశారు . ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి దేవాలయాల్లో పాలకమండలి సభ్యులుగా నియమించాలని కోరారు. లేని పక్షం లో రాబోయే కాలంలో నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్ష..

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**

జిల్లాలో గ్రూప్3 పరీక్ష మొదటిరోజైన ఆదివారం ప్రశాంతంగా జరిగింది. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. హాల్ టికెట్, గుర్తింపు కార్డు పరిశీలించి.. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే అభ్యర్థిని లోనికి పంపించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్(స్థానిక సంస్థలు) జిల్లాలోని తిమ్మాపూర్ లో ఉన్న శ్రీ చైతన్య, వాగేశ్వరి, విట్స్ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రంలోని ట్రినిటీ కాలేజీ, భగవతి హై స్కూల్, ఫండుస్ హై స్కూల్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.



ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ లు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో ప్రశ్నాపత్రాలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల సీలు ను అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ మహేశ్వర్, ఏసీపీ విజయ్ కుమార్, పరీక్ష రీజినల్ కోఆర్డినేటర్లు వరలక్ష్మి, సతీష్ సమక్షంలో తీశారు. అనంతరం అధికారులు.. స్ట్రాంగ్ రూమ్ ల నుంచి పోలీసు బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలను తరలించారు. సీఐలు కోటేశ్వర్, విజయ్ కుమార్, జాన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కాళీ చరణ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల సమస్యలు పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

- "ప్రభుత్వాలు మారిన తీరని విద్యార్థుల ఘోస"
- ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే ప్రభుత్వం పై విద్యార్థుల తిరుగుబాటు తప్పదు *
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డిమణికంఠ రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్ :**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నారని అధికారంలోకి వచ్చి పదకొండు నెలలు గడుస్తున్న విద్యారంగంపై ఎన్నికల్లో ఇచ్చిన హామీల ఊసే లేదని, విద్యాశాఖ తనవద్దే ఉంచుకొని కనీసం ఇంతవరకు సమీక్ష కూడా నిర్వహించని పరిస్థితిలో ముఖ్యమంత్రి ఉన్నారని కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు చేస్తున్న విధానాలకు పొంతన లేదని ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకపోతే విద్యార్థి లోకం ప్రభుత్వం పై తిరుగుబాటు చేస్తారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు గడిచిన పది సంవత్సరాల కాలంలో గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారు. వారి వైఖరి కారణంగా విద్యార్థి, యువత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవచ్చు అనే భావనతో కాంగ్రెస్ గెలుపు కోసం పని చేసారు, కానీ నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత పాలకులవలె వ్యవహరిస్తున్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటీలు,ల్యాప్ ట్యాప్ లు ఇస్తామని చెప్పారని అధికారంలోకి వచ్చి పదకొండు నెలలు కావస్తున్నా వాటి ఊసే లేదని, ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేక, చాల పాఠశాలలు మూత్రశాలలు ,మరుగుదొడ్లు కూడా సక్రమంగా లేని పరిస్థితిలో ఉన్నాయి. వర్షాలు పడితే కూలిపోయే శిథిలావస్థలో ఉన్నాయి. సాంఘిక, సంక్షేమ, గురుకులాల ఉన్న విద్యార్థులు సమస్యలు వర్ణనాతీతం. ఇటీవలి కాలంలో విద్యార్థులే స్వచ్ఛందంగా ధర్నాలు, నిరసనలు తెలియజేస్తున్న అధికారుల్లో ప్రభుత్వంలో చలనం లేదు. పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తమ కోర్సులు పూర్తయిన ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు వెళ్లాలన్న కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు.స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్సమెంట్ నిధులపై ఆధారపడి నడిచే కళాశాలల యాజమాన్యాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.బడ్జెట్లో కూడా విశ్వవిద్యాలయాలకు సరిపడా నిధులు కేటాయించకుండా , టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నరన్నారు.బాసర ట్రిపుల్ ఐటీ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న కనీసం విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో అధికారులు లేరు. గత ప్రభుత్వ హయంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాడు బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులను కలవడానికి వెళ్లాగా పోలీసులు అడ్డుకోవడంతో మేము అధికారంలోకి వచ్చాక వచ్చి సందర్శిస్తా అని మాట్లాడిన రేవంత్ రెడ్డి నేడు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండా బాసర ట్రిపుల్ ఐటీ నీ సందర్శించకుండా పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు.కావున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగంపై వెంటనే సమీక్ష నిర్వహించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలి.లేని యెడల విద్యార్థులను సమీకరించి సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తామని మణికంఠ రెడ్డి హెచ్చరించారు



# ఆస్ట్రేలియాతో తొలి టెస్టుకు రోహిత్ దూరం..!
# కెప్టెన్ ఎవరంటే..?






ఆస్ట్రేలియా, భారత్ (AUS vs IND) మధ్య మరో నాలుగు రోజుల్లో (నవంబర్ 22న) బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ సిరీస్ ప్రారంభంకానుంది. పెర్త్ వేదికగా తొలి టెస్టు జరగనుంది. సిరీస్ కోసం భారత జట్టు ఇప్పటికే ఆస్ట్రేలియాకు చేరుకుని ప్రాక్టీస్‌లో నిమగ్నమైంది. అయితే, కెప్టెన్ రోహిత్ శర్మ తన భార్య రెండో కాన్పు కోసం భారత్‌లోనే ఉండిపోయాడు. శుక్రవారం రాత్రి రోహిత్ సతీమణి రితికా సజ్దే పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. పితృత్వాన్ని ఆస్వాదించేందుకు అతను మరికొన్ని రోజులు భారత్‌లోనే ఉండాలనుకుంటున్నాడని సమాచారం.


**"ఆస్ట్రేలియాతో ఐదు టెస్టులు.. బుమ్రా 20 వికెట్లు పడగొడితే.."**

తొలి టెస్టుకు అందుబాటులో ఉండట్లేదని రోహిత్ బీసీసీఐ, సెలక్షన్ కమిటీకి తెలియజేసినట్లు సమాచారం. అయితే, దీనిపై బీసీసీఐ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. డిసెంబరు 6 నుంచి అడిలైడ్ వేదికగా జరిగే డే/నైట్ పింక్ బాల్ టెస్టు జరగనుంది. అంతకంటే ముందు నవంబర్ 30 నుంచి కాన్‌బెర్రాలో ఆస్ట్రేలియా దేశవాళీ జట్టు అయిన ప్రైమినిస్టర్ ఎలెవన్, భారత్ ఎ మధ్య రెండు రోజుల వార్మప్ మ్యాచ్ నిర్వహించనున్నారు. అంతకంటే ముందే భారత జట్టుతో కలిసి వార్మప్ మ్యాచ్‌లో ఆడతానని రోహిత్ బీసీసీఐకి చెప్పాడట.రోహిత్ అందుబాటులో లేకపోతే వైస్ కెప్టెన్‌గా ఉన్న జస్‌ప్రీత్ బుమ్రా పెర్త్ టెస్టులో టీమ్‌ఇండియాను ముందుండి నడిపిస్తాడు. ఇంతకుముందు కూడా బుమ్రా ఒకసారి భారత టెస్టు జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. 2022లో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌కు మందు రోహిత్ శర్మ కరోనా బారినపడి, పూర్తి ఫిట్‌నెస్‌తో లేకపోవడంతో బుమ్రాను కెప్టెన్‌గా పని చేశాడు.

# బిజెపి పార్టీ బీసీ కుల గణనను ఎందుకు వ్యతిరేకిస్తుంది..?

**ప్రజాభూమి ప్రతినిధి,చిగురుమామిడి :**

భారతీయ జనతా పార్టీ నాయకులు బీసీ కుల గణనను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని,బీసీ కుల గణనను వ్యతిరేకించడం బీసీలను మోసం చేయడమేనని బహుజన సమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ప్రశ్నించారు.ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే, కుల గణనను సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందన్నారు.రోజుకు 80వేల మంది ఏన్యుమినేటర్లతో రాష్ట్రంలో కుల గణన చేయడం జరుగుతుందన్నారు. ఈ కుల గణన సర్వేలతో బీసీ,ఎస్సీ,ఎస్టీ అనగారిన వర్గాలకు న్యాయం జరిగే పరిస్థితి ఉంటుందన్నారు.బీసీలకు సబ్ ప్లాన్ నిధులు కచ్చితంగా కేటాయించవలసి ఉంటుందని,తెలంగాణ వచ్చిన తర్వాత బీసీలకు ఎంత బడ్జెట్ కేటాయించారని ,ఎన్ని ఉద్యోగాలు వచ్చాయో అని వారు ప్రశ్నించారు.బిసి రిజర్వేషన్లు కూడా 21శాతం నుండి 42శాతానికి పెరిగే అవకాశాలుంటాయన్నారు. భవిష్యత్తులో బీసీల జనాభా ప్రకారం ఎమ్మెల్యే,ఎంపీ స్థానాలను అన్ని పార్టీలు కేటాయించవలసిన పరిస్థితి ఉంటుందన్నారు.కావాలనే బిజెపి పార్టీ ఈ కులగణనపై తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. బీహార్లో నితీష్‌కుమార్ ప్రభుత్వం బీసీ కుల గణన చేస్తే శభాష్ అన్న ప్రధానమంత్రి మోడీ తెలంగాణలో బీసీ కుల గణన చేస్తే వ్యతిరేకించడం బీసీలను మోసం చేయడమేనని బీఎస్పీ పార్టీ పార్టీ పక్షాన అడగడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం డిసెంబర్ 9నాటికి సంవత్సరం అవుతుందని ఎంతోమంది కొత్త పెన్షన్ల కొరకు వృద్ధులు వికలాంగులు ఎదురుచూస్తున్నారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ వాగ్దానంలో భాగంగా పెన్షన్ల పెంపు 2వేల నుండి 4వేలకు పెంచాలని,నిరుద్యోగ భృతి ఇవ్వాలని బిఎస్పి పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్,పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వర్ రావు..

**ప్రజాభూమి ప్రతినిధి హుస్నాబాద్:**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడు కాయిత బాల్ రెడ్డి కూతురు మనీషా రెడ్డి రోహిత్ కుమార్ రెడ్డిల వివాహానికి కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదారుడు బాల్ రెడ్డి కూతురు మనిషా రెడ్డి వివాహానికి కరీంనగర్ డెయిరీ తరపున కళ్యాణమస్తు పథకంలో భాగంగా దాదాపు 20వేల రూపాయలు విలువ చేస్తే పుస్తె మట్టేలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బోర్డు డైరెక్టర్ నారాయణరెడ్డి, హుస్నాబాద్ ఎమ్ సి సి మేనేజర్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మేనేజర్ చింతపూల నాగయ్య,అసిస్టెంట్ మేనేజర్ సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, రూట్ సూపర్వైజర్లు సీతా రవి, ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# విరాట్ కోహ్లీపై స్లెడ్జింగ్ వద్దు..
# బెడిసికొట్టొచ్చు: గ్లెన్ మెక్‌గ్రాత్



న్యూజిలాండ్‌తో (IND vs NZ) మూడు టెస్టుల సిరీస్‌ను కోల్పోయిన భారత్ మరో భారీ 'పరీక్ష'కు సిద్ధమైంది. ఆస్ట్రేలియాను వారి సొంత గడ్డపైనే (AUS vs IND) ఢీకొట్టనుంది. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా నవంబర్ 22 నుంచి మొదటి మ్యాచ్ ప్రారంభం కానుంది. రోహిత్ శర్మ గైర్హాజరీలో బ్యాటింగ్ విభాగాన్ని నడిపించాల్సిన బాధ్యత విరాట్ కోహ్లీపైనే ఉంది. గత కొన్ని సిరీసుల్లో అతడి ఫామ్ గొప్పగా ఏమీలేదు. కానీ, ఆసీస్ గడ్డపై కోహ్లీకి మంచి రికార్డే ఉంది. భారత్ హ్యాట్రిక్‌కు అడ్డుకట్ట వేసి.. ఈసారైనా సిరీస్‌ను పట్టేయాలనే లక్ష్యంతో ఆస్ట్రేలియా సిద్ధమవుతోంది. విరాట్‌ను మరోసారి భారీ స్కోర్లు చేయనీయకుండా చేస్తే .. సిరీస్‌లో ఆసీస్ పైచేయి సాధిస్తుందని మాజీ క్రికెటర్ గ్లెన్ మెక్‌గ్రాత్ వ్యాఖ్యానించాడు. ప్రస్తుత సారథి పాట్ కమిన్స్ స్లెడ్జింగ్ చేసే అవకాశాలు చాలా తక్కువని మెక్‌గ్రాత్ పేర్కొన్నాడు.

''భారత జట్టుపై తీవ్ర ఒత్తిడి ఉండటం సహజమే. కివీస్ చేతిలో 03 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. స్టార్ బ్యాటర్లు పెద్దగా ఫామ్‌లో లేరు. విరాట్ కోహ్లీపై భారం ఎక్కువే ఉంటుంది. ఆసీస్ బౌలర్లు అతడిని టార్గెట్ చేస్తారనడంలో సందేహం లేదు. కానీ, కోహ్లీకి మాపై ఇక్కడ మంచి రికార్డే ఉంది. అతడిని స్లెడ్జింగ్ చేయడం వల్ల పెద్దగా ఉపయోగం ఉండదు. అది ఆసీస్‌పైనే తీవ్ర ప్రభావం పడే అవకాశం లేకపోలేదు. ఒత్తిడిలో ఉన్న అతడిని కదిలించకుండా ఆడనివ్వాలి. ఒక్కసారి పుంజుకుంటే మాత్రం కోహ్లీని ఆపడం ఎవరి తరమూ కాదు. కెప్టెన్ పాట్ కమిన్స్ సాధారణంగా స్లెడ్జింగ్ చేయడు. కానీ, ఈసారి చేస్తే మాత్రం సంతోషమే. కమిన్స్ భావోద్వేగ ప్లేయర్. జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు చవిచూశాడు. కానీ, కోహ్లీని స్లెడ్జింగ్ చేయొద్దని మరోసారి చెబుతున్నా. ఒక్కసారి ఫైర్ అయ్యాడంటే తిరిగి చెల్లించేందుకు సిద్ధంగా ఉంటాడు'' అని మెక్‌గ్రాత్ వెల్లడించాడు.

**భారత్‌కు అలాంటి కిక్ అవసరం: మ్యాథ్యూ హేడెన్**

''స్వదేశంలో టెస్టు సిరీస్‌ను కోల్పోయిన భారత్‌కు ఆసీస్ పర్యటనలో వెనుక నుంచి మంచి కిక్ అవసరం. అప్పుడే బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమ్‌ఇండియా బలంగా పోటీనివ్వగలదు. ఒక్క సిరీస్‌లో ప్రదర్శన బాగోలేనంత మాత్రాన తేలికగా తీసుకోవడానికి లేదు. సుదీర్ఘ ఫార్మాట్‌లో టీమ్‌ఇండియాకు చాలా అనుభవం ఉంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోవాలంటే భారత్‌తోపాటు ఆస్ట్రేలియాకూ ఈ సిరీస్ అత్యంత కీలకం. ఇందులో ఏమాత్రం తేడా వచ్చినా వెనుకపడిపోవడం ఖాయం. గత రెండు పర్యాయాలు మా జట్టుకు ఇక్కడ ఎదురు దెబ్బ తగిలింది'' అని ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు మ్యాథ్యూ హేడెన్ వ్యాఖ్యానించాడు.



# గెలుపుతో కెరీర్ ముగించాలని.. డెవిస్ కప్ టైటిల్‌పై నాదల్ ఫోకస్

స్పానిష్ సూపర్ స్టార్ రఫెల్ నాదల్ తన టెన్నిస్ కెరీర్‌ను డెవిస్ కప్ విజయంతో ముగించాలని భావిస్తున్నాడు. వచ్చే వారం మలగలో ఈ మ్యాచ్ జరగనుంది. 38ఏళ్ల నాదల్ రెండేళ్లుగా వరుస గాయాలతో బాధపడుతున్నాడు. 22 సార్లు గ్రాండ్ స్లామ్‌లు గెలిచిన ఈ ఆటగాడిపైనే టోర్నీలో అందరి దృష్టి ఉంది. రిటైర్మెంట్‌పై నాదల్ స్పందిస్తూ.. డేవిస్ కప్ తర్వాత టెన్నిస్‌కు రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు ప్రకటించాడు. మలగలో జరిగే డేవిస్ కప్ ఫైనల్‌లో స్పెయిన్ విజయాన్ని అందుకునే స్థాయిలో ఆడలేనని భావిస్తే సింగిల్ మ్యాచ్‌ల నుంచి తప్పుకుంటా అన్నాడు. ఈ టోర్నీలో డబుల్స్‌కే తాను పరమితం కావచ్చని క్లారిటీ ఇచ్చాడు. సాధ్యమైనంత వరకు టాప్ పర్ఫామెన్స్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తా అని అన్నాడు. శిక్షణకు తాను ఎలా స్పందిస్తానో చూడాల్సి ఉందన్నాడు. సింగిల్స్ విభాగంలో గెలవలేనని భావిస్తే తప్పుకుంటానని తేల్చిచెప్పాడు. 2004, 2008, 2009, 2011 మరియు 2019లో స్పెయిన్ డేవిస్ కప్ గెలవడంతో నాదల్ కీలక పాత్ర పోషించాడు.



# నిరుపేద యువజంటకు ఆర్థిక సాయం అందజేత

## చేయూత అందించిన ముత్యాల జగన్ రెడ్డి ఫౌండేషన్

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం:**

గన్నేరువరం మండలం లోని జంగాపెల్లి గ్రామానికి చెందిన నిరుపేద యువ జంట బుర్ర నరేష్ దంపతులకు ఇటీవలే వివాహం జరగగా... ఆదివారం మానకొండూర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్, ఎంజేఆర్ ఫౌండేషన్ అధినేత ముత్యాల జగన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం తమ సంస్థ ఎంజేఆర్ ఫౌండేషన్ నుంచి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి పరుశురాం గౌడ్, కోతి ఆంజనేయులు, అటికం రామచంద్రం, బామండ్ల రాజు, గూడెల్లి మల్లేశం, గీకురు ఆంజనేయులు, చొక్కాల రాజకుమార్, జిర్ర ఆంజనేయులు, కోతి రాజు, బొజ్జ రవీందర్, బొజ్జ శీను, చొక్కాల వంశీ తదితరులు పాల్గొన్నారు



# ఏటీపీ ఫైనల్‌కు సిన్నర్.. ఫ్రిట్‌జ్‌తో టైటిల్ ఫైట్

వరల్డ్ నెం.1 ఆటగాడు సిన్నర్ క్రూజెస్ ఏటీపీ ఫైనల్స్ టెన్నిస్ టోర్నీ ఫైనల్‌కు చేరుకున్నాడు. ఆదివారం జరిగిన సెమీస్‌లో నార్వే ఆటగాడు కాస్పర్ రూడ్‌ను 61, 62 తేడాతో ఓడించాడు. ఫైనల్‌లో సిన్నర్ టేలర్ ఫ్రిట్‌జ్‌తో తలపడనున్నాడు. 23 ఏళ్ల సిన్నర్స్ ఈ ఏడాది ఆడిన 26 మ్యాచ్‌ల్లో 25 గెలిచాడు. రెండు నెలల క్రితం ఫ్రిట్‌జ్‌ను ఓడించి సిన్నర్స్ యూఎస్ ఓపెన్ విజేతగా నిలిచాడు. మొదటి సెమీ ఫైనల్‌లో ఫ్రిట్జ్ జర్మనీ ప్లేయర్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌పై 63, 36,76 తేడాతో విజయం సాధించాడు. 2006లో జేమ్స్ బ్లేక్ తర్వాత ఏటీపీ ఫైనల్ చేరిన తొలి అమెరికా ఆటగాడిగా ఫ్రిట్జ్ నిలిచాడు.



# ప్రాక్టీస్ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ బ్యాటింగ్..
# టీంఇండియాకు బిగ్ రిలీఫ్

వాకా స్టేడియంలో ఆదివారం జరిగిన ఇంట్రా స్క్వాడ్ వార్మప్ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ బ్యాటింగ్‌కు దిగడంతో టీం ఇండియాకు బిగ్ రిలీఫ్ లభించినట్లయింది. అయితే ఆదివారం జరిగిన మ్యాచ్‌లో గంట పాటు రాహుల్ బ్యాటింగ్ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. బ్యాటింగ్ సమయంలోనూ రాహుల్ ఎలాంటి ఇబ్బంది పడలేదని తెలుస్తోంది. మ్యాచ్ తొలి రోజు గాయం కారణంగా కేఎల్ రాహుల్ బ్యాటింగ్‌కు దిగలేదు. ప్రసిద్ధ్ కృష్ణ వేసిన బంతి రాహుల్ మోచేతికి తాకడంతో రాహుల్‌కు గాయమైంది. ఫిజియో సూచనల మేరకు రాహుల్ గ్రౌండ్‌ను వీడాడు. ఇదే ఇంట్రాస్క్వాడ్ ప్రాక్టీస్ మ్యాచ్‌లో స్లిప్‌లో క్యాచ్ అందుకుంటుండగా గిల్ బొటనవేలు ఫ్రాక్చర్ అయింది. దీంతో గిల్ తొలి టెస్ట్ ఆడటం లేదు. నవంబర్ 15న రోహిత్ దంపతులకు బాబు పుట్టడంతో హిట్ మ్యాన్ సైతం పెర్త్ టెస్ట్‌కు అందుబాటులో ఉండనున్నట్లు సమాచారం. కేఎల్ రాహుల్, అభిమన్యు ఈశ్వరన్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్‌లు భారత్‌కు టాప్ ఆర్డర్‌లో ఆప్షన్లుగా ఉన్నారు.




# ఫిఫా ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు సర్వం సిద్ధం

హైదరాబాద్వేదికగా జరగనున్న ఫిఫా ఫ్రెండ్లీ ఫుట్ బాల్ మ్యాచ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం గచ్చిబౌలి స్టేడియంలో జరగనున్న మ్యాచ్ కు స్పోర్ట్స్ అధికారులు సర్వం సిద్ధం చేశారు. కాగా రేపు ఇండియా వర్సెస్ మలేషియామధ్య మ్యాచ్ జరగనుంది. అయితే తెలంగాణలో తొలిసారిగా జరుగుతున్న ఫిఫా ఫ్రెండ్లీ టోర్నమెంట్ కు హైదరాబాద్ వేదిక అవడం విశేషం.



రాయపర్తి మండలం కొత్తూరు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడ్డూరి మురళీధర్ ద్వితీయ పుత్రుడు రఘుమోహన్ తపస్విల వివాహం హైదరాబాద్ నాగోల్ స్వాగత్ గ్రాండ్ హోటల్లో ఘనంగా జరిగింది. ఈ వివహమహోత్సవా వేడుకకుపాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి హాజరై నూతన వధువరులను అశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాయపర్తి మండలం సన్నూరు గ్రామ ఆర్టీసీ ఉద్యోగి సుదగాని మల్లికార్జున్ కుమారుడి వివాహ మహోత్సవ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే యశస్వీని ఝాన్సీ రెడ్డి వెంట మండల నాయకులు, గ్రామస్థులు, తదితరులు, ఉన్నారు.. - ప్రజాభూమి ప్రతినిధి, పాలకుర్తి

# విటమిన్ 'డి' లోపం.. ఇవే అనారోగ్య సమస్యలు




మనిషి శరీరానికి విటమిన్ విటమిన్ 'డి' చాలా అవసరం. ఇది లోపించడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. శారీరక సమస్యలు, మానసిక సమస్యలు కూడా వస్తాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. విటమిన్ లోపం వల్ల డిప్రెషన్ కు లోనవుతారని దాని నుంచి బయటపడేందుకు కొన్ని జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు.

డిప్రెషన్ అనేది ఒక సాధారణ సమస్య. దీనికి చాలా కారణాలు ఉండొచ్చు. విటమిన్ డిని సన్‌షైన్ విటమిన్ అని కూడా పిలుస్తారు, ఇది మన శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. ఇది ఎముకలను దృఢంగా ఉంచుతుంది. రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. మానసిక స్థితిని నియంత్రిస్తుంది. కాబట్టి శరీరానికి చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తారు.

ఎండలో తక్కువ సమయం గడపడం వల్ల విటమిన్ డి లోపం ఏర్పడుతుంది. శరీరంలో ఎముకలు బలహీనపడటం, జుట్టు రాలడం మొదలైన అనేక సమస్యలు వస్తాయి. దీంతో పాటు డిప్రెషన్ కు లోనవుతారు.

విటమిన్ డి మెదడులో సెరోటోనిన్ స్థాయిలను పెంచడానికి సహాయపడుతుంది, ఇది మానసిక స్థితిని నియంత్రించే న్యూరోట్రాన్స్మిటర్. విటమిన్ డి స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు, సెరోటోనిన్ స్థాయిలు కూడా తగ్గుతాయి. తద్వారా డిప్రెషన్ వస్తుంది. విటమిన్ డి లోపం ఆందోళన, బైపోలార్ డిజార్డర్ , ఇతర మానసిక ఆరోగ్య సమస్యలతో కూడా ముడిపడి ఉంటుంది.

కాబట్టి రోజు కనీసం ఒక గంట పాటు ఎండలో తిరగాలని, సూర్య కిరణాలు తాకేలా చూసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ప్రకృతి సిద్ధంగా దొరికే డి విటమిన్ ను కూడా ఆస్వాదించలేకపోతున్నారని ఇది చాలా ప్రమాదకరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.




# నూడుల్స్ తింటున్నారా.. అయితే జాగ్రత్త



ఇన్‌స్టంట్ నూడుల్స్‌లో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు తక్కువగా ఉంటాయి. సోడియం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటు పెంచడమే కాకుండా గుండె సంబంధిత వ్యాధులకు కారణమవుతుంటాయి. ఈ ఇన్ స్టంట్ న్యూడుల్ అధిక కొవ్వు ఉత్పత్తి అవుతుంది. దీని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అయితే కొన్ని నూడల్స్ బ్రాండ్ లలో ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపేవి ఉంటాయి. ముఖ్యంగా దీనివల్ల రక్తంలో చక్కెర పెరుగుదల ప్రారంభం అవుతుంది. అధిక బరువు సమస్యలు తలెత్తవచ్చు. పోషక విలువలు అందకుండా పోతాయి.

విటమిన్స్ , మినరల్స్, ఫైబర్ లోపం తలెత్తి, శరీరం బలహీనంగా మారిపోతుంటుంది. అందుకే నూడుల్స్ ను ఎక్కవగా కాకుండా తక్కువ తినాలని పిల్లలకు దూరంగా ఉంచాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# కాలేయ వ్యాధి లక్షణాలు ఇవే..



మానవ శరీరంలో కాలేయం ఆరోగ్యం చాలా ముఖ్యం. మన జీవనశైలిలో కాలేయం ఆరోగ్యంగా ఉంటే చాలా వరకు ఇబ్బందులు తలెత్తవు. కాలేయం ఆరోగ్యం కోసం సిగరెట్, మద్యానికి దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అధిక కొవ్వు, చక్కెర, ప్రాసెస్డ్ ఫుడ్స్ తినడం వల్ల కాలేయం దెబ్బతింటుంది. వీటికి ఎక్కువగా దూరంగా ఉండాలని చెబుతున్నారు.

హెపటైటిస్ ఏబీసీడీఈ లాంటి వైరస్ ల వల్ల కాలేయం చెడిపోతుంది. నాన్‌ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ కాలేయం లో కొవ్వు మోతాదుపెరిగి దాని పనితీరు క్షీణిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయి అధికంగా ఉండడం వలన కాలేయం మీద ఒత్తిడి పెరుగుతుంది, దీని ఫలితంగా కాలేయం దెబ్బతింటుంది. కొంత మందికి కాలేయ వ్యాధులు వారసత్వం కింద వస్తుంటాయి. కాలేయం పై రసాయనాలు, మందులు ఎక్కువగా ప్రభావితం చేస్తాయి. అధిక బరువుతో కూడా కొన్ని సార్లు లివర్ డ్యామేజీకి కారణం అవతుంటుంది.

కాలేయ వ్యాధికి కారణమయ్యే లక్షణాలు ఇలా ఉంటాయి. దురద చర్మం, వికారం లేదా వాంతులు, మలం రంగులో మార్పు, కడుపు నొప్పి, వాపు, మూత్రం రంగులో మార్పు, చర్మం, కళ్ళు పసుపు రంగులోకి మారడం లాంటి లక్షణాలు కనిపిస్తుంటాయి

ప్రజాభూమి

## నిజమే ఆ అరగంట బాలేదు.. కానీ : 'కంగువా'పై జ్యోతిక రివ్యూ

సూర్య హీరోగా శివ దర్శకత్వం వహించిన మూవీ 'కంగువా'. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈసినిమాపై మిశ్రమ స్పందనలు వచ్చాయి. తాజాగా ఈసినిమాపై తన అభిప్రాయాన్ని తెలియజేశారు సూర్య సతీమణి, నటి జ్యోతిక. సూర్య భార్యగా కాకుండా ఒక మూవీ లవర్‌గా తాను ఈ రివ్యూ ఇస్తున్నట్లు తెలిపారు.

"కంగువా.. అద్భుత చిత్రం. సూర్య నటన విషయంలో ఎంతో గర్వంగా ఉన్నాను. నిజమే మొదటి అరగంట అనుకున్న స్థాయిలో లేదు. అలాగే సౌండ్ చాలా ఎక్కువగా ఉంది. ఎన్నో చిత్రాల్లో లోపాలు ఉంటాయి. ఇలాంటి ప్రయోగాత్మక చిత్రాల్లో అలాంటి చిన్న లోపాలు ఉండటంలో తప్పులేదు. మూడు గంటల సినిమాలో కేవలం తొలి అరగంట మాత్రమే కదా సరిగా లేనిది. నిజం చెబుతున్నా.. ఇదొక అద్భుత సినిమాటిక్ అనుభూతిని అందించింది. ఆయన చిత్రాల్లో ఇలాంటి కెమెరా వర్క్‌ను మునుపెన్నడూ చూడలేదు. ఈ చిత్రానికి వస్తోన్న నెగెటివ్ రివ్యూలు చూసి ఆశ్చర్యపోయా. గతంలో విడుదలైన భారీ బడ్జెట్ చిత్రాల్లో మహిళలను తక్కువ చేసేలా డైలాగ్స్ ఉన్నా, సన్నివేశాలు బాగోకపోయినా ఇలాంటి రివ్యూలు చూడలేదు. భారీ యాక్షన్ సన్నివేశాలు, సెకండాఫ్‌లో మహిళలపై చిత్రీకరించిన ఫైట్ సీన్స్, కంగువాపై చిన్నారి ప్రేమ గురించి ఎవరూ మాట్లాడటం లేదు. నాకు తెలిసి రివ్యూ చేసే సమయంలో పాజిటివ్స్ మరిచిపోయినట్లు ఉన్నారు. విడుదలైన తొలి రోజు నుంచే ఇంత నెగెటివిటీని చూడటం బాధగా ఉంది. అద్భుతమైన దృశ్యాన్ని రూపొందించడానికి బృందం ఎంచుకున్న కాన్సెప్ట్, ప్రయత్నానికి తప్పకుండా ప్రశంసలు దక్కాలి" అని జ్యోతిక పేర్కొన్నారు.



## కాంతార చాప్టర్ 1' రిలీజ్ ఎప్పుడంటే..?

కన్నడ నటుడు రిషభ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కాంతార చాప్టర్ 1. దాదాపు రెండేళ్ల క్రితం విడుదలైన 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్‌గా ఇది సిద్ధమవుతోంది. రిషభ్ స్వీయ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోన్న శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. తాజాగా చిత్రబృందం రిలీజ్ డేట్‌ను ప్రకటించింది. వచ్చే ఏడాది అక్టోబర్ 2న విడుదల చేయనున్నట్లు తెలిపింది.

**సూపర్‌స్టార్ కొడుకు.. గొర్రెలు కాస్తున్నాడట!**

'కాంతార'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు రిషభ్ శెట్టి. 2022లో చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం వసూళ్ల పరంగా బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించింది. రూ.16 కోట్ల బడ్జెట్‌తో రూపుదిద్దుకోగా రూ.450 కోట్లు వసూలు చేసిందని అంచనా. ఈ చిత్రానికి గాను ఆయన ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు. 'కాంతార'కు ప్రీక్వెల్‌గా 'కాంతార: చాప్టర్ 1' రానుండడంతో దీనిపై అంచనాలు ఏర్పడ్డాయి. పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. హోంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ దీనిని నిర్మిస్తున్నారు. జయరామ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. కదంబుల కాలంలో సాగే ఆసక్తికర కథాంశంతో ఇది ఉండనుంది. దీనికోసం రిషబ్ కలరిపయట్టు యుద్ధ విద్యలో గత కొన్నాళ్లుగా కఠిన శిక్షణ తీసుకుంటున్నారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ అతిథి పాత్రలో కనిపించనున్నారంటూ గత కొన్నిరోజులుగా వార్తలు వస్తున్నాయి. దీనిపై ఎన్టీఆర్ కూడా స్పందించారు. రిషభ్ ప్లాన్ చేస్తే తాను తప్పకుండా యాక్ట్ చేస్తానని అన్నారు.





## 'పుష్ప' ఎప్పుడూ తగ్గడు.. కానీ: అల్లు అర్జున్ స్పీచ్

"'పుష్ప' ఎప్పుడూ తగ్గడు కానీ మీ ప్రేమ కోసం తగ్గుతాడు" అంటూ అభిమానుల్లో జోష్ నింపారు అల్లు అర్జున్. తన కొత్త సినిమా 'పుష్ప 2' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడారు. "తొలిసారి బిహార్‌కు వచ్చా. ట్రైలర్ ఎలా ఉంది? పుష్ప.. ఫ్లవరు కాదు వైల్డ్‌ఫైరు. గత మూడేళ్లుగా 'పుష్ప 2'.. ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారతీయ చిత్రంగా నిలిచిందంటే కారణం మీ ప్రేమే. ప్రతి ఒక్కరికీ 'పుష్ప' బృందం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ ఈవెంట్‌కు సహకరించిన బిహార్ పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు. ఫ్యాన్స్.. మీ సమక్షంలో ట్రైలర్ విడుదల చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నా" అని అన్నారు.



## కెరియర్‌లోనే తొలిసారి.. రెమ్యూనరేషన్ తీసుకున్న దిశా పటానీ..!

కోలీవుడ్ స్టార్ సూర్య నటించిన చిత్రం కంగువ. పీరియాడికల్ యాక్షన్ మూవీని దర్శకుడు సిరుత్తై శివ తెరకెక్కించారు. ఈ భారీ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మించారు. ఈ నెల 14న విడుదల ఈ చిత్రానికి మిశ్రమ స్పందన వస్తున్నది. ఇక మూవీలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ప్రతినాయకుడిగా నటించాడు. హీరోయిన్‌గా హాట్‌బ్యూటీ దిశా పటానీని నటించింది. కంగువ మూవీ కోసం దిశా పటానీ కళ్లు చెదిరేలా రెమ్యూనరేషన్ తీసుకున్నది. ఈ మూవీలో దిశా పటానీ తన నటనతో ఏమాత్రం ఆకట్టుకోలేకపోయింది. గతంలో వచ్చిన చిత్రాల్లోనూ నటనతో ఆకర్షించలేకపోయింది. కేవలం అందాల ఆరబోతను చూసే ఆమెకు ఛాన్స్ ఇస్తున్నారంటూ పలువురు విమర్శిస్తున్నారు. ఇక మూవీ కోసం కోసం దిశ రూ.5కోట్లు రెమ్యూనరేషన్ వసూలు చేసింది. గతంలో ఏ సినిమాకు తీసుకోని విధంగా కంగువా మూవీకి భారీగా ఫీజు వసూలు చేసిందని టాక్ వినిపిస్తున్నది.

printed& Published &edited by Chandra shekar vippala, from Adhya publications, hyderabad, phone no... 9951121243 (Trial version)